

**7**

**పాఠశాల స్థలాన్ని మింగేసిందెవరూ?**


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -23 శుక్రవారం 21 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

- లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పుస్కారం అందచేత
- చిరుకు తమ్ముడిగా పుట్టినందుకు గర్విస్తున్నా
- అన్నయ్యకు అబినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్



హైదరాబాద్**మార్చి20(జర్నలిస్ట్ వార్త):**ప్రముఖ నటుడు చిరంజీవిని హౌస్ ఆఫ్ కామన్స్ యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవికి ఈ గౌరవం దక్కింది మిగతాది 2లో...

## బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ పై పోలీసులు సీరియస్

- రానా, విజయ్ దేవరకొండ సహా పలువురు నటులపై కేసు
- 25 మందిపై కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు
- అరెస్టు భయంతో దేశం వదిలి పారిపోయిన యూట్యూబర్లు



హైదరాబాద్,మార్చి20(జర్నలిస్ట్ వార్త):
తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ వ్యవహారం మరింత ముదురుతోంది. ఈ యాప్స్ ను ప్రమోట్ చేసిన వారిపై తెలంగాణ పోలీసులు సీరియస్ గా దృష్టి సారించారు. ఇప్పటికే పదకొండు మంది సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. మిగతా 2లో...



## అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

### సూర్యాపేట సభలో కెటిఆర్

- విషప్రచారంతోనే బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది
- అభివృద్ధి పనుల ముందు విషప్రచారమే గెలిచింది
- ప్రజల పక్షాన కొట్లాడుతున్న కార్యకర్తలు వీరులు



**సూర్యాపేట,వమార్చి20(జర్నలిస్ట్ వార్త):**
ఓ సింగర్ చెప్పినట్లుగా...అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మిగతాది 2లో...

## ఉద్యమం పేరుతో దోపిడీ చేసారు

నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

### జాబ్ క్యాలెండర్‌తో పాటు..

### కారుణ్య నియామకాలు

- ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది
- కారుణ్యనియామకాలపై గతంలో నిర్లక్ష్యం చేశారు
- నిరుద్యోగులను మోసం చేసినందుకే బిఆర్ఎస్ ఓటమి
- మిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు పేరుతో పాటు బిజినెస్
- బిల్డ్ నౌ పోర్టల్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

హైదరాబాద్, **మార్చి20(జర్నలిస్ట్ వార్త):**
సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ...కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. మిగతాది 2లో...




## నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

### ఉదయం 9.30 నుంచి ప్రారంభం



హైదరాబాద్,**మార్చి20(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకానున్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ అమలుకు ముందడుగు

### ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకుంటున్నాం : అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రకటన

**ఏపీ అసెంబ్లీలో చర్చ - కీలక ప్రసంగం చేసిన సీఎం చంద్రబాబు**



అమరావతి,**మార్చి20(జర్నలిస్ట్ వార్త):**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసే దిశగా సామాజిక న్యాయం కోసం తమ నిబద్ధతను నిరూపించుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో పేర్కొన్నారు. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబా పూలే, ఎన్టీ రామారావు వంటి మహనీయులను స్మరించుకుంటూ ఎస్సీ వర్గీకరణను ముందుకు తీసుకువెళుతున్నామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనపై ఏపీ అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సైతం ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకతను స్పష్టం చేశారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక న్యాయంలో భాగంగా ఎస్సీలకు వర్గీకరణ చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారని చంద్రబాబు వెల్లడించారు మిగతా 2లో...

## ఐపిఎస్ అభిషేక్ మహంతికి ఊరట

### క్యాట్ ఆదేశాలపై 24 వరకు హైకోర్టు స్టే



హైదరాబాద్, **మార్చి20(జర్నలిస్ట్ వార్త):**
ఐపీఎస్ అధికారి అభిషేక్ మహంతికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఏపీలో రిపోర్టు చేయాలంటూ డీవోపీటీ జారీ చేసిన ఉత్తర్వులపై ఈనెల 24 వరకు స్టే విధించింది. తెలంగాణలో ఐపీఎస్‌గా విధులు నిర్వహిస్తోన్న అభిషేక్ మహంతిని ఏపీలో రిపోర్టు చేయాలని గత నెలలో డీవోపీటీ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ అభిషేక్ మహంతి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ క్యాట్‌ని ఆశ్రయించారు. మిగతా2లో...

## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు కాల్పుల మోత

### పలువురు మావోలు మరణించినట్లు సమాచారం



2లో.

## బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

### జిహెచ్ఎంసి ఎన్నికల కేసు కొట్టివేత



2లో.

# చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

(మొదటి పేజి తరువాయి)

యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది.. చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు, ఏయన్నార్ జాతీయ పురస్కారం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా)- 'అవుట్ స్టాండింగ్ అఛీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. 156 సినిమాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు ఆయన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు శత వసంతాల వేడుకల్లో భాగంగా ఆ అవార్డును స్వీకరించారు. గతేడాదే.. దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించిన విషయం తెలిసిందే. సినీ, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం అందించింది. చిరుకు ఈ పురస్కారం రావడంపై పవన్‌కల్యాణ్ ఆనందం వ్యక్తంచేశారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ పురస్కారం చిరంజీవి కీర్తిని మరింత పెంచిందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. సాధారణ మధ్యతరగతి ఎక్సైజ్ జ్ కానిస్టేబుల్ కుమారుడిగా జీవితం మొదలుపెట్టి.. స్వశక్తితో, కళామతల్లి దీవెనలతో మెగాస్టార్‌గా ఎదిగారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరిస్తున్నారు. ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు ఎప్పుడూ గర్వంగా ఉంది. ఆయన్ని అన్నయ్యగా కంటే తండ్రి సమానుడిగా భావిస్తాను. నేను జీవితంలో ఏం చేయాలో తెలియక, అయోమయం లో ఉన్న పరిస్థితుల్లో నాకు మార్గం చూపించిన వ్యక్తి మా అన్నయ్య. నా జీవితానికి హీరో చిరంజీవి. తన సేవాగుణంతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. తాను ఎదగడమే కాకుండా తన కుటుంబంతో పాటు మరెంతోమంది ఎదుగుదలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాయం చేశారు ప్రతిభ ఉంటే ఎవరైనా ఏ రంగంలోనైనా రాణించవచ్చు అనడానికి ఉదాహరణగా నిలిచారు. చిరంజీవి సమాజానికి అందించిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారం కూడా అందించింది. తనకు యూకే పార్లమెంట్ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించిన వార్త నాకెంతో సంతోషాన్ని కలిగించింది. ఈసందర్భంగా చిరంజీవికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకొని మా అందరికీ మార్గదర్శిగా ఉండాలని కోరుకుంటు-న్నాను. ఆ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందుమిశ్రాకు ప్రత్యేక ధన్యవాదాలు' అని పవన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# ఉద్యమం పేరుతో దోపిడీ చేసారు

(మొదటి పేజి తరువాయి)

కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం అని వివరించారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడిపోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను ఓడించారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదన్నారు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదే సందర్భంలో విపక్షాల విమర్శలపై ధీటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, సీఎంపై ప్రజలు కోపంతో ఉన్నారని ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. నా మీద వ్యతిరేకత, కోపం ఉందని కొందరు అంటున్నారు.. రైతు రుణ మాఫీ చేసినందుకు నాపై కోపంగా ఉన్నారా..? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు కోపంగా ఉన్నారా..? మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రయత్నం చేస్తున్నందుకు కోపంగా ఉన్నారా..? 59 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకు నాపై కోపంగా ఉన్నారా..? దేనికి ప్రజలు నాపై కోపంగా ఉంటారంటూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు. అలాగే.. రేవంత్ రెడ్డికి పాలన మీద పట్టు రాలేదంటూ వస్తోన్న విమర్శలపైన ఆయన స్పందించారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. రాజయ్యను కారణం లేకుండా మంత్రి పదవి నుంచి తొలగిస్తే పట్టు వచ్చినట్టా..? సచివాలయానికి రోజు వెళ్లకపోతే పట్టు- వచ్చినట్టా అని ప్రశ్నించారు. ఏమి తెలియకుండానే ఈ స్థాయికి వచ్చానంటారా..? నల్లమల్ల నుంచి వచ్చా.. మానవ మృగాలు ఎలా ఉంటాయో నాకు తెలియదా అని హాట్ కామెంట్స్ చేశారు. కాకపోతే సీఎం అనేటోడికి విజ్ఞత ఉండాలని.. అందుకే నేను విజ్ఞతతో ప్రవర్తిస్తున్నానని అన్నారు. అందుకే ఇవాళ సామాన్యుడు కూడా సెక్రటేరియట్‌కు వస్తున్నారన్నారు. నేను ఆదేశాలు ఇస్తే కేటీఆర్ ఈపులు పగొలగొట్టరా..? కోదండరామ్ ఇంటి తలుపులు పగలగొట్టినోళ్లు కేటీఆర్ ఇంటి తలుపులు పగలకొట్టడం ఎంతసేపు.. వాళ్లలాగే మేం అణిచివేయాలనుకుంటే ఎంతసేపు అని హాట్ కామెంట్స్ చేశారు. ఇకపోతే టిటిడి వ్యవహారంపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. వారికి టిటిడి ఉంటే మనకు వైటిడి, భద్రాద్రి ఉందన్నారు. వాళ్లను బతిలాడి దర్శనం కోసం పాకులాడాలా అని అన్నారు. మకు ఇక్కడ శివాలయాలు తక్కువా అని అన్నారు. మిస్ ఇండియా పోటీలు నిర్వహిస్తే కెటిఆర్‌కు వచ్చిన నొప్పేందని అన్నారు. ఫార్ములా కేసులోకోట్లు కొల్లగొట్టిన నీకు నాపై మాట్లాడే అర్హత లేదన్నారు. మిస్ ఇండియా పోటీలతో 3వేల ఛానల్స్ వస్తున్నాయని, ఫుడ్ ఇండస్ట్రీకి పెద్ద పండగని అన్నారు. కెసిఆర్ మందు డోర్ డెలివరీ చేస్తే..నేను ఇసుక డెలివరీ చేస్తున్నా..జానారెడ్డి లాంటి వారిని అవమానించారు. సిఎం అయినంత మాత్రాన టెంపర్ మారదని రేవంత్ స్పష్టం చేశారు.

# అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

(మొదటి పేజి తరువాయి)

ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సభలో కేటీ-ఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు- ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు- ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు- తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటింది మొదట ఎన్టీఆర్.. ఆ తరువాత కేసీఆర్ అని తెలిపారు. గులాబీ జెండా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా కూడా సమర్థవంతంగా నిలబడింది.. విజయవంతంగా ఉద్యమం, సమర్థవంతమైన పాలన అందించింది బీఆర్ఎస్ పార్టీ.. తమ పాలన తెలంగాణ రాష్ట్రానికి అవసరం.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. అయితే, బీఆర్ఎస్ పార్టీకి పోయింది అధికారమే.. ప్రజల అభిమానం కాదు అని కేటీ-ఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణకు ఏనాటికైనా శత్రువే.. బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ రేవంత్ పై ఈగ వాలకుండా కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. బండెనక బండి కట్టి.. ఏప్రిల్ 27న వరంగల్ సభకు ప్రజలు కదిలి రావాలి.. అసెంబ్లీ లో జగదీష్ రెడ్డి మంట్లడిందాంట్లో తప్పులేదు.. స్పీకర్ కు కులం ఆపాదించడం దురదృష్టకరం.. గడ్డం ప్రసాద్ స్పీకర్ కావాలని బీఆర్ఎస్ పోటీ కూడా పెట్టలేదు.. అసెంబ్లీని గాంధీభవన్ తో పోల్చిన ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ కు లేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను, జగదీశ్ రెడ్డి పదేండ్లు మంత్రిగా పని చేశాం. ఇక్కడున్న వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు.. ఇలా రకరకాల పదవులు వచ్చాయి. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతున్నది మన కోసం కాదు.. ప్రజల కోసం. టీ-ఆర్ఎస్ పుట్టు-క చరిత్రలో అనివార్య పరిస్థితిలో వచ్చింది. ఇవాళ కూడా బీఆర్ఎస్ అధికారం కోరుకోవడం.. తెలంగాణకు చారిత్రక అవసరం. కర్కశ కాంగ్రెస్ పాలన పీడ వదిలించుకోవాలంటే గులాబీ జెండాతోని అయితదని ప్రజలు గుర్తించారని కేటీ-ఆర్ పేర్కొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క సూర్యాపేట గెలిచింది. పార్లమెంట్‌లో ఓడిపోయాం. చాలా మంది అన్నారు అయిపోయింది వీళ్ల పని అని. పార్టీ మూతపడుతది అని మాట్లాడారు. ఒక ఫినిక్స్ పక్షిలాగా ఆకాశాన్ని అందుకునే విధంగా అద్భుతంగా తన పోరాట పటిమతో ముందుకు సాగుతదో.. అదే విధంగా ఇవాళ కదం తొక్కి అటు- కాంగ్రెస్‌కు, ఇటు- బీజేపీకి కాళరాత్రులు చూపెడుతున్న మీ అందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాం. మేం ఒక్క నిరసనకు పిలుపునిస్తే కేసులు పెట్టినా భయపడకుండా పోరాడుతున్న మీ అందరికీ హృదయపూర్వకంగా మనస్కారం చేస్తున్నా. మీరు గొప్ప పోరాటం చేస్తున్నారు అని కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. సమావేశంలో జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలుకు ముందడుగు

(మొదటి పేజి తరువాయి)

చరిత్రలో కొన్ని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి ఉండటానికి గల కారణాలను విశ్లేషించిన అనంతరం, స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయన్న విషయం స్పష్టమవుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా కులాలు వెనుకబడిన వర్గాలుగా అనిపిస్తే వర్గీకరణ చేయొచ్చని సుప్రీంకోర్టు గతంలో తీర్పునిచ్చిందని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి వర్గీకరణకు కట్టుబడి ఉంటుందని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. బుడగ జంగాల సమస్యను పరిష్కరించడానికి ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపి, కేంద్రం ఆమోదం తెలిపిన తర్వాత వారిని ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

జిల్లా వారీగా కేటగరైజేషన్ తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, 2026లో జరగబోయే జనాభా లెక్కల సేకరణ తర్వాత ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అన్ని పార్టీలు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు.

వ.ఈ సందర్భంగా కుల వివక్షత నిర్మూలనకు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కృషిని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీలు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి అనేక జీవోలు జారీ చేశామని, ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చూశామని తెలిపారు.ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, సామాజిక న్యాయం కోసం ఎన్టీ రామారావు చేసిన కృషిని స్మరించుకున్నారు. బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా, ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్‌గా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని ఆయన అన్నారు. కాకి మాధవరావును చీఫ్ సెక్రటరీగా నియమించామని గుర్తు చేశారు.రాష్ట్రపతిగా కె.ఆర్. నారాయణన్, అబ్దుల్ కలాంలను ఎన్నుకోవడంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించిందని చంద్రబాబు అన్నారు. ఎన్డీఏ కూటమి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులోనూ ఈ దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు.తూర్పు కాపులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదన్న సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జనసేన, బీజేపీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నూతన సంవత్సరంలో పి-ఫోర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా సమాజంలో పేదరికాన్ని నిర్మూలించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు కాల్పుల మోత

## పలువురు మావోలు మరణించినట్లు సమాచారం

**రాయపూర్,మార్చి20(జర్నలిస్ట్ వార్త):** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం మరోసారి కాల్పులతో దద్దరిల్లుతోంది. గురువారం బీజాపుర్-దంతెవాడ సరిహద్దులో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో పలువురు మావోయిస్టులు మృతి చెందారని సమాచారం. బీజాపూర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న దట్టమైన అడవుల్లో భద్రతా బలగాలు నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఇందులో భాగంగా జిల్లాల నుంచి సంయుక్త బలగాలు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు- పోలీసులు వర్గాలు తెలిపాయి. బీజాపుర్ జిల్లాలోని గంగలూరు ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారని సమాచారం అందడంతో బలగాలను పంపినట్లు- ఎస్పీ జితేంద్రయాదవ్ వెల్లడించారు. ఇప్పటికీ కాల్పులు కొనసాగుతున్నాయని, భద్రతా సిబ్బంది వచ్చిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. మరోవైపు నారాయణపూర్ జిల్లాలో ఐఈడీ పేలడంతో సిబ్బందిలో ఒకరు గాయపడ్డారు.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ పై పోలీసులు సీరియస్

(మొదటి పేజి తరువాయి)

తాజాగా మియాపూర్ పోలీసులు మరో 25 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు చేశారు. ప్రదీప్ శర్మ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు టాలీవుడ్ హీరోలు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండలతో పాటు మొత్తం 25 మందిపై కేసు నమోదు చేశారు. ఇందులో నటీనటులు, యూట్యూబర్లు ఉన్నారు.కేసు నమోదైన ప్రముఖులలో ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, నీతూ అగర్వాల్, విష్ణుప్రియ, వర్షిణి, అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభాశెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్‌ఖాన్, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత తదితరులు ఉన్నారు. వీరిలో టేస్టీ తేజ మంగళవారం పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. గురువారం యాంకర్ విష్ణుప్రియ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. యూట్యూబర్లు హర్ష సాయి, పరేషాన్ భాయ్స్ ఇమ్రాన్ అరెస్టు భయంతో దుబాయ్ కి పారిపోయారని ప్రచారం జరుగుతోంది.

# ఐపిఎస్ అభిషేక్ మహంతికి ఊరట

(మొదటి పేజి తరువాయి)

స్టే ఇచ్చేందుకు నిరాకరించిన క్యాట్.. డీవోపీటీ-, తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలకు నోటీ-సులు జారీ చేస్తూ విచారణ వాయిదా వేసింది. డీఓపీటీ- ఉత్తర్వుల మేరకు ఈనెల 20వ తేదీలోపు ఏపీలో రిపోర్టు చేయాల్సి ఉండగా.. అభిషేక్ మహంతి హైకోర్టును ఆశ్రయించారు. డీఓపీటీ ఉత్తర్వులపై క్యాట్ స్టే ఇవ్వకపోవడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేటాయించారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. తెలంగాణకు చెందిన అభిషేక్ మహంతిని నిబంధనలకు విరుద్ధంగా ఏపీకీ కేటాయించారని ఆయన వాదించారు. గతంలో ఈ కేటాయింపులపై డీఓపీటీకి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసిందని, అఖిల భారత సర్వీసు అధికారుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని మళ్లీ కేటాయింపులు చేయాలని ఆదేశించినట్లు- తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు అభిషేక్ మహంతి తన స్థానికతతో పాటు-... సర్వీసు వివరాలన్నీ డీఓపీటీ-కి సమర్పించారని, వీటిని పరిగణనలోకి తీసుకోకుండా మళ్లీ ఏపీకీ కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. పిటీ-షనర్ వాదనలు విన్న హైకోర్టు డీఓపీటీ-తో పాటు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు నోటీ-సులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

# నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

## ఉదయం 9.30 నుంచి ప్రారంభం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకానున్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్లు విడుదల చేశామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,650 సెంటర్లను ఏర్పాటు- చేశారు. మొత్తం 5, 09,403 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్నట్టు- తెలిపారు. కాంపోజిట్ పేపర్లకు పరీక్షరాసేవారికి మాత్రం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామరి తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా పదో తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తున్నారు. విద్యార్థులు ఆ బుక్‌లెట్‌లోని పేజీల్లోనే ఆన్సర్లు రాయాల్సి ఉంటుంది. అడిషనల్ కావాలంటే కూడా ఇస్తారు. పేపర్లు లీకేజీని అరికట్టేందుకు ప్రశ్నపత్రాలపై మొదటి సారిగా క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నారు. అలాగే తొలిసారిగా ఒక్కో పేపర్‌పై ఒక యూనిక్ నంబర్‌ను సైతం ముద్రిస్తున్నారు. ఈ యూనిక్ నంబర్ ప్రశ్నపత్రంలోని అన్ని పేజీలపై ఉంటుంది. ఇక సైన్స్‌లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు పరీక్షలను వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకే పరీక్ష జరుగుతుంది. గణితం పరీక్ష రోజున గ్రాఫ్ పేపర్ విడిగా ఇస్తారు.సీఎస్‌డీవో గదుల్లో సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్నపత్రాల బండిట్స్ తెరుస్తారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040-23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

# బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

## జిహెచ్ఎంసి ఎన్నికల కేసు కొట్టివేత

**హైదరాబాద్,మార్చి20(జర్నలిస్ట్ వార్త)::** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచార సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలైంది. అయితే, తగిన ఆధారాల్లేవన్న కారణంతో హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ అనంతరం ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. బండి సంజయ్‌పై నమోదైన కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తరఫున న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. బండి సంజయ్ మత విద్వేషాలను రెచ్చగొట్టారని నిరూపించే ఆధారాలు లేవని న్యాయవాది వాదించారు. ఆధారాలు లేకుండా రాజకీయం చేయడానికి కేసు నమోదయ్యిందని కోర్టుకు వివరించారు. కేవలం రాజకీయ కారణాల రీత్యా ఈ కేసును పెట్టారని, న్యాయపరంగా దీని ఆధారభూతతను పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ వాదనలను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి, బండి సంజయ్‌పై నమోదు చేసిన కేసులో తగిన ఆధారాలు లేవని తేల్చారు. ఎలాంటి నేరపూరిత ప్రకటనలు లేకుండా కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది.అన్ని వాదనలు పరిశీలించిన తర్వాత, బండి సంజయ్‌పై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. తగిన ఆధారాల్లేకుండా నేరపూరిత ఉద్దేశంతో కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పుపై బండి సంజయ్ అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాజకీయ కక్ష సాధింపుకు నిదర్శనమని, న్యాయం గెలిచిందని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

# ఉద్యమ పోరులో అసువులు బాసిన ఆత్మలకు శాంతి చేకూరింది

## - 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఫలించింది - ఎస్సీలంతా కృతజ్ఞత భావం ప్రకటిస్తున్నారు

## - కాంగ్రెస్ పార్టీ ప్రజాపార్టీగా మరోసారి రుజువైంది - కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి సుధాకర్

**గోవిందరావుపేట్/మార్చి20(జర్నలిస్ట్ వార్త):** ఏబిసిడి వర్గీకరణ ప్రవేశపెట్టాలని సంవత్సరాల తరబడి ఎస్సీ వర్గాలు చేస్తున్న ప్రయత్నాలు ఫలించాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సుధాకర్ అన్నారు. గురువారం గోవిందరావుపేట్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడిదల సాంబయ్య అధ్యక్షతన చేపట్టిన ఎస్సీ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలకు పైగా ఎస్సీలకు జరుగుతున్న అన్యాయాలపై అనేక ఎస్సీ ఉద్యమా సంఘాలు ఏర్పడ్డాయన్నారు. చిరకాల కాంక్ష నెరవేర్చుకునే దిశగా పయనిస్తూ ఉద్యమ పోరులో అనేకులు అసువులు బాసారని విచారం వ్యక్తం చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు యదావిధిగా కొనసాగుతున్న సుదీర్ఘ పోరాటం ఫలించింది. ఏబిసిడి వర్గీకరణ బిల్లు ఆమోదించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీలంతా కృతజ్ఞతా భావం ప్రకటిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల చిత్రపటాలకు క్షీరాభిషేకాలు నిర్వహిస్తున్నారు. ప్రజా శ్రేయస్సుకై ప్రాధాన్యతనిస్తూ పరిపాలనా సాగించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మని మరోసారి రుజువైందన్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ ఎస్సీ కులాలు, ఎస్సీ ఉపకులాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎస్సీ వర్గాలకు జరుగుతున్న అన్యాయాలపై ఎవరు స్పందించిన చరిత్ర లేదన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణను ప్రారంభించారని తెలిపారు. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి సీతక్క, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సహాయ, సహకారంతో విజయవంతంగా అసెంబ్లీలో ఏకగ్రీవ



తీర్మానం చేశారు. అసెంబ్లీ స్పీకర్ ప్రవేశపెట్టిన బిల్లును పాస్ చేయడం ఎస్సీ కులాలకు న్యాయం చేసిన వారుగా చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి యావత్తు ఎస్సి ప్రజానీకం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉన్నారని చెప్పారు. 30 సంవత్సరాల పైబడి ఉన్నటువంటి ఎస్సీల వర్గీకరణ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిష్కరించి ఎస్సీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని కొనియాడారు.
కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో మాట ఇస్తే వెనుకడుగేసే ప్రసక్తే ఉండదన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. భారతదేశంలోనే ఎక్కడ లేని విధంగా ఎస్సీ వర్గీకరణ కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఏర్పాటు చేయడం తెలంగాణ రాష్ట్ర ఎస్సీలకు దక్కిన గౌరవం అన్నారు. ఏబిసిడి రిజర్వేషన్లు ఏ ఒక్క కులానికి గోరంత అన్యాయం జరగకుండా ముఖ్యమంత్రి ఈ యొక్క రిజర్వేషన్లు కల్పించాలని అభిప్రాయపడ్డారు. గత బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు పరిపాలన చేసి ఎస్సీలను ఎంతగానో మోసం చేసిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, బిఆర్ఎస్ నాయకులంతా ఎస్సీలను మోసం చేసి, వారి ఓట్లు దండుకుని గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చారని చెప్పారు. ఉద్యమ సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మొట్ట మొదటి దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మాట ఇచ్చి, మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి, కెసిఆర్ కే దక్కుతుందన్నారు. మూడెకరాల భూమి ఇస్తానని చేతగాని ఇచ్చి, దళితులను మోసం చేసినటువంటి పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. ఇవే కాకుండా అనేక రంగాలలో దళితులను మోసం చేసినటువంటి ఘనత బిఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్, కేటీఆర్ లకు దక్కుతుందని అన్నారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విసుగెత్తిన రాష్ట్ర ప్రజానీకం ఒక్కసారిగా వారిని గద్దె దించారు. ఇప్పటి నుంచి చిత్తశుద్ధితో మోసపూరిత తత్వం వదిలిపెట్టి దళితులను మోసం చేసే ప్రయత్నాలు మానుకోవాలని ఖబర్దార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీగా చరిత్ర నుంచే పేరుగాంచిందన్నారు. ఎస్సీ వర్గీకరణ ఆమోద బిల్లును ప్రవేశపెట్టి మరోసారి కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ మాత్రమే కాదు దళితుల పార్టీ అని రుజువు చేసుకుందన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రజల సాధన, చిరకాల ఆకాంక్ష 60 సంవత్సరాల సుదీర్ఘ పోరాటానికి నాంది పలికింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 12 వందల మంది విద్యార్థులు బలిదానం చేసుకున్న కారణంగా అప్పుడూ కాంగ్రెస్ పార్టీనే చెల్లించి పోయిందన్నారు. బలిదానాలతో రాష్ట్రమంతా స్మశానంగా తయారు కాకముందే సరైన నిర్ణయానికి కాంగ్రెస్ పార్టీ పూనుకుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాన్ని కోల్పోతామని తెలిసినప్పటికీ రాజకీయ కుతంత్రాలు ప్రదర్శించకుండా రాష్ట్ర ప్రజల ప్రాణాలే ముఖ్యమని ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఒడిగట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని చెప్పుకొచ్చారు. ఆ తరువాత కెసిఆర్ కుట్ర రాజకీయాలు ప్రదర్శిస్తే నమ్మి మోసపోయిన తెలంగాణ ప్రజానీకం 10 సంవత్సరాలు వారికి అధికారాన్ని కట్టబెట్టిందన్నారు. నమ్మించి మోసం చేసిన ఆయన అసలు రాజకీయం ప్రజలకు అర్థమైంది కాబట్టే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించి, నేడు బలహీన వర్గమైన ఎస్సీ కులాలకు వర్గీకరణ బిల్లు ఆమోదించి మరోసారి చరిత్రను తిరగరాసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటే యావత్ ప్రజానీకానికి మేలు జరుగుతుంది తప్ప కీడు జరిగే ప్రసక్తి కలలోనైన జరగదని మాట్లాడారు. మంచితనం ముందు చెడు ఎంతో కాలం నిలబడదనే సత్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. అందువల్లే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని భావించారు. ప్రజా శ్రేయస్సు కోసం ఇలా పనిచేసే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం కళ్ళల్లో పెట్టుకు కాపాడతారని అన్నారు. కాంగ్రెస్ చేపడుతున్న అనేక రకాలుగా అభివృద్ధి చేపడుతుంటే జీర్ణించుకోలేని బీఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారు. వారికి దమ్ముంటే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు చేసిన ఏబిసిడి వర్గీకరణ ఎందుకు చేయలేకపోయారని సవాల్ విసిరారు. ఎస్సీ వర్గాలను ఎందుకు వారి హక్కున చేర్చుకోలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎస్సీల జీవితాలు బాగుపడుతుంటే ఓర్వలేక పోతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా దళితులకు మోసం చేయాలనుకోవడం మానేసి బీఆర్ఎస్ నాయకులు మంచి చేయాలనే జ్ఞానోదయం కలిగి ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దళిత వర్గాలు క్షీరాభిషేకాలు చేస్తూ, జేజేలు కొడుతుంటే ఓర్చుకోలేకపోతున్నారని అన్నారు. నేటి నుంచి తెలంగాణ ఎస్సీ వర్గానికి చెందిన ప్రజలు రేవంత్ రెడ్డి వెంట ఉన్నారని చెప్పారు. ఇక బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు ఏంటో వారికే అర్థం కాని పరిస్థితిలో పడ్డారని వ్యాఖ్యానించారు. వర్గీకరణ చేపట్టిన శుభ సందర్భంలో మరొకసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, సీతక్క, ఉత్తం కుమార్ రెడ్డి లకు పేరుపేరునా మంత్రి వర్గానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీలంతా కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో గోవిందరావుపేట మాజీ ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, బుసాపురం మాజీ సర్పంచ్ పాలెం యాదగిరి, బుసాపురం ఎస్సీసెల్ గ్రామ అధ్యక్షులు తిప్పారపు రాజబాబు, పస్రా గ్రామం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వంగ శ్రీను, చల్వాయి గ్రామ కమిటీ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక బత్తిని లుకాస్, ఎస్సీసెల్ మండల నాయకులు నద్దునూరి రతన్, బుర్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవిక బడ్జెట్ అందరికీ సంతృప్తి నిచ్చిన బడ్జెట్

### - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్



**పర్వతగిరి/మార్చి20(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ త్రుప్తినిచ్చిందని పర్వతగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. గురువారం ఆయన విలేఖర్ల సమక్షంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా అస్తవ్యస్తంగా ఉన్న వాటన్నిటిని అధిగమించే ప్రయత్నం చేస్తూనే, 3 లక్షల 4 వేల 9 వందల 65 కోట్ల ప్రణాళికతోరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షిస్తూ తీసుకువచ్చిన బడ్జెట్ మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు, స్కూల్, విశ్వవిద్యాలయాలు, రైతన్నలకు, ఇటు విద్యుత్తు, నీటిపారుదల శాఖ, వైద్యం, పౌరసరఫరా, రోడ్లు, భవనాలు ఒకటి కాదు, రెండు కాదు అన్ని వర్గాలు, అన్ని వ్యవస్థలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ సంతృప్తినిచ్చిందని, ఆమోదయోగ్యంగా ఉన్నదని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**పర్వతగిరి/మార్చి20(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుగ్యాల వసంతరావు దశదిన కార్యక్రమంలో గురువారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వసంతరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్లుడు జూలపెల్లి వెంగళ రావు, కూతురు శోభ రాణి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గొడుగు బిక్షపతి, కల్లెడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముదురకోల రమేష్, అన్నారం గ్రామపార్టీ అధ్యక్షులు గొడుగు రమేష్, నాయకులు చింతపట్ల మల్లికార్జున్, కంటెం సుధాకర్, వడ్లకొండ రమేష్, నీలం శ్రీనివాస్, మెడగని యాకయ్య, రాణా ప్రతాప్, ఆకారపు రాములు, మంజుల రమేష్, చిరుత వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన రవీందర్ రెడ్డి



**రాయపర్తి/మార్చి 20(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని జయరాం తండా గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ బానోత్ పద్మరవి ల నానమ్మ బానోత్ బీకి అనారోగ్యంతో మరణించగా గురువారం వారి పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈధులకంటి రవీందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు లిభూక్య సమ్మయ్య,వెంకన్న,తాండాల యాకయ్య,భూక్యా రామాదాసు,భాధవత్ సోమన్న,లక్ష్మణ్,గడ్డమీధీ శ్రీకాంత్,భాధవత్ లాక్ పతి,గుగులోత్ రమేష్,లక్ష్మాణ్,గుగులోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్ మహమ్మారిని ప్రారంభ దశలోనే నివారించాలి

### -భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

భూపాలపల్లి/మార్చి20(జర్నలిస్ట్ వార్త): డ్రగ్స్ మహమ్మారిని ప్రారంభ దశలోనే గుర్తించి, నివారించాలని భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరేఅన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత, విద్యార్థులు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి విక్రయ దారులు యువతనే లక్ష్యంగా చేసుకుని తమ కార్యకలాపాలను కొనసాగిస్తారని, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందన్నారు. నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, బందువులకు దూరమవుతారని అన్నారు.



చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఎస్పి సూచించారు. దీనిపై యువత చైతన్యం కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్ వినియోగిస్తే చాల




దుష్పరిణామాలు, చూపుతాయని పేర్కొన్నారు. జిల్లాలో డ్రగ్స్, గంజాయి సంబధిత సమాచారం తెలిస్తే 87126 58111 నెంబర్ కు ఫోన్ చేసి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని, డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో ప్రజలు భాగస్వాములు కావాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్పి కిరణ్ ఖరే హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి శాఖకే గతిలేని బడ్జెట్

### -రైజింగ్ తెలంగాణా ఎలా సాద్యాం -జీ ఏం పి ఎస్ నల్లబెట్ట చిన్న రాజు

ఐనవోలు/మార్చి20(జర్నలిస్ట్ వార్త): నిన్న అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు స్వయంగా ముఖ్యమంత్రి చూస్తున్న పశుసంవర్ధక శాఖకే కేటాయింపులు తగ్గిస్తే, రాష్ట్రం రైజింగ్ తెలంగాణా ఎలా సాధ్యమవుతుందని, రాష్ట్రంలో ఉన్న గొర్లకాపర్ల సంక్షేమానికి, జీవాల సంరక్షణకు ఏ మాత్రం సరిపోయే అవకాశం లేదని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం (జి.ఎం.పి.ఎస్) జిల్లా కమిటీ విమర్శించింది. గురువారం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య బడ్జెట్‌పై ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రవిందర్ మాట్లాడుతూ ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరానికి మొత్తం 3,04,965 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టగా, ముఖ్యమంత్రి చేతిలో ఉన్న పశు సంవర్ధక శాఖకు బడ్జెట్‌లో కేవలం 1,674 కోట్ల రూపాయలు ప్రతిపాదించారు. ఈ శాఖకు 2023%-%2024లో 2,035కోట్లు కేటాయించగా, గత 2024%-%2025సంవత్సరంలో 65కోట్లు తగ్గించి 1,970 కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం గత సంత్సరం కంటే కూడా 1,803 తగ్గించి 1,674 కోట్ల రూపాయలు కేటాయింపులు చేశారు. ఈ మూడేండ్ల కాలం పరిశీస్తే మొత్తం బడ్జెట్ 60వేల కోట్ల పెంచగా, పశుసంవర్ధక శాఖకు మాత్రం 361 కోట్లు తగ్గించారు. కేటాయింపులకే ఈ విధంగా ఉండే నిధులు విడుదల చేసే నాటికి ఇంకా ఎన్ని కోతలు పెడుతారో అర్థం కాని పరిస్థితి. కేటాయించిన 1,674 కోట్ల రూపాయలలో కూడా పశుసంవర్ధక మరియు మత్స్యశాఖల ఉద్యోగుల జీతభత్యాలకు కార్యాలయాల నిర్వహణకే ఎక్కువ మొత్తం ఖర్చవుతుంది. ఇక మిగిలిన వాటిల్లో మామిడిపల్లిలో నిర్మితమవుతున్న పశు వైద్య టీకా ఉత్పత్తి కేంద్రం 100కోట్లుగా, మేలు జాతి పశువుల అభివృద్ధి కోసం కంసాన్‌పల్లిలో క్రొత్త ఫ్రోజెన్ సెమన్ బుల్ స్టేషన్ నిర్మాణానికి 21.06 కోట్లు, కొహెడలో ఎక్స్ పోర్ట్ ఓరియెంటెడ్ హెూల్ సేల్ చేపల మార్కెట్‌కు 47 కోట్లు వ్యయం చేయనున్నారు. పాడిరైతుల ప్రోత్సహకానికి 4.20కోట్లు విభజించారు. పశువుల ఆరోగ్య సంవరక్షణను గాలికొదిలేసి కేవలం 6.25కోట్లుగా చూపారు. ప్రగతిపద్దుల్లో మత్స్యకారుల అభివృద్ధికి ప్రత్యేకంగా



12కోట్లు విభజింపి చూపారు. గొర్రెల పెంపకందార్ల ఊసేలేదు. గొర్రెల పెంపకందార్ల ఫెడరేషన్‌కు ఒక్క పైసా ఇవ్వలేదు. గొల్లకురుమ ఆత్మగౌరవ భవనాలకు ఒక్క రూపాయి కేటాయించలేదు. యాదవ కార్పోరేషన్‌కు 50 కోట్లు కేటాయింపులు చూపారు కానీ దేనికి ఖర్చు చేస్తారనే వివరణ లేదు.
తెలంగాణ రాష్ట్ర దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాల సాధనకు ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ 2050" అనే ప్రణాళికతో ముందుకు నడిపిస్తామని ప్రకటించిన ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిణామం 200 బిలియన్ డాలర్ల నుండి పదేండ్లలో ఐదు రెట్లుగా అభివృద్ధి చేసి 1000 బిలియన్ డాలర్లు(టిలియన్ డాలర్)కు తీసుకెళ్తామని ప్రకటించారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ అనుబంధ రంగాల్కెన పాడి పరిశ్రమ మరియు గొర్రెల పెంపకానికి నిధులు కేటాయించకుండా, గ్రామీణ అభివృద్ధి ఎలా సాధ్యం అవుతుంది. ఇది చూస్తుంటే తెలంగాణ "ఫాలింగ్ 2050"(పడిపోయే తెలంగాణ) వలె కనబడుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్‌ను సవరించి పశుసంవర్ధక శాఖకు నిధులు కేటాయింపులు పెంచాలి. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన రెండో విడుత లిగొర్రెల పంపిణీ నగదు బదిలీ కోసం, గొర్రెల భీమా, ప్రమాదాల్లో మరణించే గొర్ల కాపరులకు ఎక్స్‌గ్రేషియో, కాపరులకు పెన్షన్, జీవాలకు షెడ్లు మరియు ఫెడరేషన్‌కు నిధులు, నూతన పశు వైద్యశాలల నిర్మాణం కోసం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో గొర్రెల కాపరుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

# భద్రకాళి చెరువు పూడికతీత పనులు వేగవంతం చేయాలి

## - పూడికతీత పనులను పరిశీలించిన మంత్రి సురేఖ






వరంగల్/మార్చి20(జర్నలిస్ట్ వార్త): వరంగల్ మహానగరంలోని భద్రకాళి చెరువు పూడికతీత పనులు మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. గురువారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె అర్.నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ, జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, ప్రావీణ్య, సంబంధిత శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పూడికతీత పనుల వివరాలను కలెక్టర్, అధికారులు మంత్రికి వివరించారు. ప్రతిరోజు చెరువు పూడికతీత పనులు కొనసాగుతున్నాయని, సోమవారం నుండి విద్యుత్ లైట్లను, తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసి రాత్రి వేళలోనూ పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మంత్రికి వివరించారు. అదేవిధంగా పూడిక మట్టిని తీసుకుని వెళ్లి, వచ్చే వాహనాలకు 2 వైపులా అంతర్గత రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఉన్న మార్గం ద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా మరో మార్గాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. చెరువు పూడికతీత పనులు, అందుకు సంబంధించిన ఏర్పాట్లను సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మంత్రికి వివరించారు. అనంతరం జూ పార్క్ వైపు నుండి వచ్చే మురుగు నీరును భద్రకాళి చెరువులో చేరకుండా ప్రణాళికను రూపొందిస్తే, బాగుంటుందని కుడా ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ చెరువులోకి మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బయటికి వెళ్లేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నాటికి చెరువు పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. చెరువు పూడిక తీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా పీఓ అజిత్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### భద్రకాళి చెరువు పూడికతీత పనులు సంబంధిత అధికారులతో పరిశీలించిన హనుమకొండ కలెక్టర్

భద్రకాళి చెరువులో కొనసాగుతున్న పూడికతీత పనులను గురువారం మంత్రి పర్యవేక్షణకు ముందే సంబంధిత శాఖల అధికారులతో కలిసి హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పరిశీలించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలతో కలిసి పూడికతీత పనుల పురోగతి గురించి సాగునీటి పారుదల శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ శంకర్ లను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు జరిగిన పూడికతీత వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. మట్టి తరలించేందుకు చెరువు మార్గంలో వీలైనన్ని అంతర్గత దారులు మరిన్ని ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. త్వరగా అధిక సంఖ్యలో వాహనాల ద్వారా మట్టి తరలింపు చేయించాలన్నారు. ఏవైన ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వారి వెంట కుడా పీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు ఉన్నారు.

### పూడికతీత పనులు అధికారుల సమన్వయంతో నిర్వర్తించాలి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి చెరువు పూడికతీత పనులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో నిర్వర్తించాల్సిన బాధ్యతలపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సాగునీటిపారుదల శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ శంకర్ మాట్లాడుతూ పూడికతీత మట్టిని తరలించేందుకు వెహికల్ పాసులు జారీ చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రవేశం, వెలుపలికి వెళ్లే మరో దారిని ఏర్పాటు చేస్తే ఇబ్బందులు ఉండవని అన్నారు. రాత్రి వేళలో మట్టిని తరలించేందుకు అదనపు సిబ్బందిని పర్యవేక్షించేందుకు కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పూడికతీత మట్టిని తరలించేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంతర్గత రహదారిని ఒక్కరోజు లోనే పూర్తయ్యే విధంగా అధికారులను ఆదేశించారు. సిబ్బంది పర్యవేక్షణ కోసం 2 రోజుల్లో పెద్ద కంటైనర్ ఏర్పాటు తాగునీరు, కుర్చీలు సమకూర్చాలని పేర్కొన్నారు. విడతల వారీగా విధులు నిర్వర్తించేందుకు అక్కడ తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. కౌంటర్లను ఏర్పాటు చేసి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. రాత్రివేళ విధులు నిర్వర్తించేందుకు అదనపు సిబ్బంది నియమించాలన్నారు. 2 నీటి ట్యాంకర్లను అందుబాటులో ఉంచాలన్నారు. వీలైనన్ని విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. మట్టి తరలింపునకు ఒకే వైపు కాకుండా మరో మార్గం ద్వారా తరలించేందుకు ప్రత్యామ్నాయ రోడ్డును సిద్ధం చేయాలన్నారు. సోమవారం నుండి రాత్రి వేళల్లోనూ మట్టిని తరలించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. టెండర్ దారులు ఎంత త్వరగా మట్టిని తరలిస్తే అంత మంచిదని అన్నారు. అధికారులు, టెండర్ దారులు సమన్వయంతో త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న టెండర్ దారులతో మట్టి తరలింపునకు సంబంధించి కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఏసీపీలు దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగబాబు, ఎంవీఐ వేణుగోపాల్, భద్రకాళి చెరువు పూడికతీత మట్టి టెండర్ దారులు పాల్గొన్నారు.

### ప్రస్తుతం చేస్తున్న రవాణకే ఇబ్బంది పడితే ఎలా?

#### చూసి చూడనట్లు వ్యవహరించడం తప్పు..!

ప్రయాణికులు, పాదచారులు, హనుమకొండ వరంగల్ పట్టణాలకు చెందిన వారు, వివిధ అవసరాల రీత్యా వెళ్లే ప్రజలు, విద్యార్థులు, అధికారులు నిరంతరం ప్రయాణం చేస్తూ ఉంటారు. ఇలాంటి క్రమంలో భద్రకాళి చెరువు పూడికతీత అభివృద్ధి పనులను ప్రారంభించి, మట్టిని తరలిస్తున్నారు. దీంతో వందలాది లారీలు ఎడతెరిపి లేకుండా రెండు వైపులా అతివేగంగా ప్రయాణిస్తున్నాయి. ఎవరికైనా ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదవ సంభవిస్తే ఎలా? అన్న సందేహం వచ్చినవారు అనేక రకాలుగా ఆరోపణలు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రయాణిస్తున్న వాహనాలకే ప్రజలు వణికిపోతే ఎలా? మరింత వేగవంతం చేసేలా అధిక సంఖ్యలో వాహనాలను ఏర్పాటుచేసి మట్టిని తరలించేందుకు కృషి చేయాలని మంత్రి కొండ సురేఖ, కలెక్టర్ ప్రావిణ్య ఆదేశాలు జారీ చేస్తున్నారు. ప్రణాళికబద్ధంగా రూపొందించిన కార్యచరణ మరింత ప్రమాదకర పరిస్థితి రూపుదిద్దుకోనుంది. హంటర్ రోడ్డుపై ప్రయాణించకుండా కొంతమంది ప్రయాణికులు ఎవరిని ప్రశ్నించాలో తెలియని పరిస్థితిలో ఇతర మార్గాలను వెతుక్కుని ప్రయాణం చేస్తున్నారు. ఎవరికి ఎలాంటి ప్రమాదాలు సంభవిస్తే మాకేంటి అన్న చందంగా ప్రజా ప్రతినిధులు అధికారులు వ్యవహరిస్తున్నారని హంటర్ రోడ్డు సమీపంలోని బాధితులు మాట్లాడుతున్నారు. ఆ మార్గంలో ఉన్న వ్యాపారాలు పూర్తిగా మూసివేసి జీవనం కోల్పోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికులు, ఆటోలకు చెందిన వాహనదారులు లారీల అతివేగం చూసి భయపడుతూ ఆందోళన చెందుతున్నారు. ఆర్టిఏ కార్యాలయ సమీపంలోని గుడిసె వాసులు నివాసం చేయలేని పరిస్థితి చోటు చేసుకుంది. వాహనాల రాకపోకల మధ్య దుమ్ము తాండవం చేస్తూ, ఇళ్లపై మనుషులపై దుమ్ము వ్యాపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరిని ఆశ్రయించాలో తెలియని బాధిత వర్గాలు విలేకరులను ఆశ్రయించి తమ గోడును వివరిస్తున్నారు. ఇట్టి విషయమై ప్రజలు, వాహనదారులు, ప్రయాణికులు పడుతున్న ఇబ్బందుల దృశ్య, ఆర్టిఏ కార్యాలయ సమీపంలోని గుడిసె వాదులు వారు ఎదురీదుకున్న సమస్య పట్ల జర్నలిస్ట్ వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి అనుగుణంగా ప్రజలు, అధిక సంఖ్యలో ప్రయాణించే హంటర్ రోడ్డు కాకుండా వేరే మార్గాన్ని ఎంచుకుని లారీల ప్రయాణాన్ని దారి మళ్లించాలని పలువురు కోరుతున్నారు. కనీసం ఎవరు పట్టింపు చేసిన, చేయకపోయినా? జర్నలిస్ట్ వార్త దినపత్రికలో ప్రజల ఇబ్బందులపై ప్రత్యేక కథనాన్ని ప్రచురితం చేసిన యాజమాన్యానికి, విలేకరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ధైర్యంగా పరీక్షలు వ్రాయాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి/మార్చి20(జర్నలిస్ట్ వార్త):పదవ తరగతి వార్షికలు పరీక్షలు ధైర్యంగా వ్రాయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం నేటినుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, ధైర్యంగా పరీక్షలు వ్రాయాలని సూచించారు. విద్యార్థులు సంవత్సర కాలం పాటు ఉపాధ్యాయుల శిక్షణలో ఎంతో శ్రమించి, పట్టుదలతో ఈ దశకు చేరుకుని పూర్తి స్థాయిలో సన్నదం అయ్యారని తెలిపారు. ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధిస్తారని సూచించారు. విద్యార్థి భవిష్యత్తుకు ఇదొక ముఖ్యమైన అడుగు అని, ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ నెల 21వ తేది నుండి వచ్చేనెల 4వ తేది వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 3449 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. విద్యార్థులను ఉదయం 9 గంటల నుండే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని, 9.35 తదుపరి అనుమతి ఉండదని విద్యార్థులు నిర్ణీత సమయం వరకు వేచిఉండకుండా 30 నిముషాలు. ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులతో పాటు విధులు నిర్వహించే సిబ్బందికి సైతం సెల్ ఫోన్స్, చేతి వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలతో పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిలేదని, నిశిత పరిశీలన తదుపరి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని ఆయన స్పష్టం చేశారు.

# పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

## - పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి



పర్వతగిరి/మార్చి20(జర్నలిస్ట్ వార్త): పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి తెలిపారు. గురువారం పర్వతగిరి మండల విద్యా వనరుల కేంద్రంలో (ఎమ్మార్సి) కార్యాలయంలో చీఫ్ సూపరిండెంట్ లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ లతో సమావేశం నిర్వహించారు. అనంతరం పర్వతగిరి మండలంలో 3 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, పర్వతగిరి ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు, ఆదర్శ పాఠశాలలో 179 మంది విద్యార్థులు, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయాలయంలో 157 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పర్వతగిరి ఉన్నత పాఠశాల సెంటర్ లో చీఫ్ సూపరిండెంట్ గా పాక రమేష్ బాబు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా పి. కుమారస్వామి, ఆదర్శ పాఠశాలలో చీఫ్ సూపర్డెంట్ గా ఎస్. హేమమాలిని, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా ఏ. కిషన్ రావు, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయాలయంలో చీఫ్ సూపరిండెంట్ గా డి రవికుమార్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా వి వెంకటనారాయణ విధులు నిర్వహించనున్నారని తెలిపారు. పర్వతగిరి ఉన్నత పాఠశాలలో 13 మంది ఉపాధ్యాయులు, ఆదర్శ పాఠశాలలో 12 మంది, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 11 మంది ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహించనున్నారని తెలిపారు.ద

# సరస్వతీ పుష్కరాల ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు





**భూపాలపల్లి/మార్చి20(జర్నలిస్ట్ వార్త):**

కాళేశ్వరంలో మే 15 నుండి 26వ తేదీ వరకు జరగనున్న సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే గురువారం ఈఓ కార్యాలయంలో సమీక్షించారు.పుష్కరాల సందర్భంగా భక్తుల సౌకర్యాలను మెరుగుపరిచేందుకు చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించారు. సరస్వతి విగ్రహం ఏర్పాటుకు స్థలం నిర్ణయించడం, విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు రహదారి నిర్మాణం, పురుషులు, మహిళల కోసం శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు.గోదావరి హారతికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సరస్వతి పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ప్రణాళికతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పూర్తిచేయాల్సిన శాశ్వత, తాత్కాలిక పనులకు ముందుగానే షెడ్యూల్ తయారు చేసుకోవాలని, సిబ్బందిని పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేసి పనుల్లో వేగం పెంచాలని సూచించారు.అంచనాల్లో వ్యత్యాసాలు చేపట్టే పనులపై నివేదికలు రెండు రోజుల్లో అందచేయాలని సూచించారు. పుష్కర సమాచారం తెలిసేలా ప్రత్యేకంగా యాప్ తయారు చేయాలని, విస్తృత ప్రచారానికి అంబాసిడర్ ను నియమించాలని తెలిపారు.



పుష్కర 12 రోజుల కార్యక్రమాలకు సంబంధించి షెడ్యూల్ తయారు చేయాలని ఈఓను ఆదేశించారు. వేడి దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం గోదావరిలో చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. గోదావరిలో నీని నిల్వలను పరిశీలించాలని తెలిపారు. సత్రం పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సూచించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రముఖ ప్రాంతాలలో ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని సూచించారు. గోదావరిలోకి భక్తులు వెళ్ళకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అంతకు ముందు విఐపి ఘాట్, గోదావరి ఘాటు వద్ద చేపట్టనున్న పనులను, సత్రం పనులను పరిశీలించారు. తదుపరి ఈఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంజినీరింగ్ శాఖల ద్వారా చేపట్టనున్న పనుల ప్రగతిని వివరించారు.ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, ఎస్పీ కిరణ్ ఖరే, దేవస్థానం ఆర్జేసీ రామకృష్ణారావు, పంచాయతిరాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్, దేవస్థానం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమయస్ఫూర్తితో పరీక్షలు రాయాలి

## -యూత్ నాయకులు మట్టా రామకృష్ణ

**కల్లూరు/మార్చి20,(జర్నలిస్ట్ వార్త):**



సమయస్ఫూర్తితో పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలని కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మట్టా రామకృష్ణ తెలియచేసారు. గురువారం ఈ సందర్భంగా మట్టా రామకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మారు మూల గ్రామాల నుండి పదివ తరగతి పరీక్షలు రాయడానికి వస్తున్న పిల్లలు సకాలంలో పరీక్ష హాళ్లకు చేరుకునే విధంగా రావాలి. ఒకవేళ ప్రయాణం లో ఇబ్బందులు ఉన్న విద్యార్థులకు వాహన దారులు లిఫ్ట్ ఇచ్చి విద్యార్థుల ను పరీక్ష హాళ్లకు చేరుకునే విధంగా సహాకారించాలని అయన మండల వాహనా దారులను కోరిరారు.ఆరోగ్యకరమైన సమాజం, పాఠశాల తరగతి గదిలోనే రూపు దిద్దుకుంటుంది అని,తరగతి గదిలో సంవత్సరం అంత చదివిన విషయాన్ని సమయస్ఫూర్తితో పరీక్షలు రాయడం మీ ముందున్న కర్తవ్యం అని అన్నారు.కష్టపడి పరీక్షలు మంచిగా రాసి మీ తల్లిదండ్రులకు,మీ ఉపాధ్యాయులకు, మీ స్కూల్ కి అలాగే గ్రామానికి మంచి పేరు తేవాలని మండల విద్యార్థిని విద్యార్థులకు సూచన చేసారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607 తెలుగు దిన పత్రిక

## హామీలకే పరిమితమైన తెలంగాణ బడ్జెట్

# గిరిజనులకు తీవ్ర అన్యాయం

### -ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్



**రాయపర్తి/మార్చి20(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందనీ తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు భూక్య సురేందర్ రాథోడ్ నాయక్ అన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు అనేక హామీలు ఇచ్చిందని. సమ్మక్క సారక్క పథకం కింద ప్రతి గిరిజన తండా,గూడెం పంచాయితీలకు 25 లక్షలు ఇస్తామని మోసం చేసిందని అన్నారు.అధికారంలోకి వచ్చిన మొదటిసారి పూర్తిస్థాయి బడ్జెట్లో గిరిజనులకు ఇచ్చిన హామీల గురించి బడ్జెట్ ప్రసంగంలో కానీ కేటాయింపుల్లో గాని లేకపోవడం గిరిజనులను మోసం చేయడమేని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 – 26 మొత్తం రాష్ట్ర బడ్జెట్ 3,04,965 లక్షల కోట్లలో రెవెన్యూ బడ్జెట్ 2,26,982 కోట్లలో గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం గిరిజన సబ్ ప్లాన్ కు 22,698 కోట్లు న్యాయంగా రావాల్సి ఉండగా కేవలం 17, 169 కోట్లు మాత్రమే కేటాయించి గొప్పగా కేటాయించామని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు.ఎప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.

## బాధిత కుటుంబాలకు నిత్యావసరాలు అందజేత



**రాయపర్తి/మార్చి20(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని కోలన్ పల్లి గ్రామానికి చెందిన నాగండ్ల వెంకన్న, కొండూ రు గ్రామానికి చెందిన గిలకత్తుల లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించగా గురువారం బాధిత కుటుంబాలను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతాకుల రంగా రెడ్డి పరామర్శించి వేరు వేరుగా 50 కేజీ ల బియ్యం నిత్యావసరాలను అందజేశారు. ఈ కార్యక్రమ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,కొలను పల్లి పాక్స్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న,బిఆర్ఎస్ నాయకులు వంగాల నర్సయ్య,దేశబోయిన ఉపేందర్, మాజీ ఉప సర్పంచ్ కొమ్ము రాజు,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్,పులి సోమయ్య, పూస కుమార్, నేరెళ్ల రాములు, పులి అంజయ్య, ఎండీ షేరజ్ పాషా, కొమ్ము కుమార్, పుల్ల శ్రీను, పూస రాజేష్, కాసారం రాంరెడ్డి, బట్టు వీర్, గోలి సంపత్, జీయముల, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## తండ్రి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేసిన కుమారుడు గాదెగొని రాజు



**చెన్నారావుపేట/మార్చి20(జర్నలిస్ట్ వార్త):**
చెన్నారావుపేట మండల కేంద్రంలోని గాదెగొని సదయ్య గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన జ్ఞాపకార్థం వారి కుమారుడు రాజు సంధ్య చెన్నారావుపేట మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల బోజెర్వు గ్రామంలో చదువుతున్న సుమారు 30 మంది విద్యార్థులకు ప్లేట్లను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే సెవ భావాన్ని కలిగి ఉండాలని క్రమశిక్షణతో చక్కగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పెద్దల పట్ల గౌరవం తల్లిదండ్రుల పట్ల ప్రేమ ఆప్యాయతలు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ రవీందర్ ఉపాధ్యాయులు పి విజేందర్ రావు, యు.పరమేశ్వర్ ,వి.రమేష్ అంగన్వాడి సిబ్బంది స్వర్ణలత,అమ్మాజీ సుజాత,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**చెన్నారావుపేట/మార్చి20(జర్నలిస్ట్ వార్త):**చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు పరీక్ష సామాగ్రిని అందించారు సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థలు చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షా సమయంలో ఇలాంటి టెన్షన్కు గురికా వద్దని అన్నారు. మానసికంగా ప్రశాంతతగా ఉండి ఎంతో ఉత్సాహంగా పరీక్షలను రాయాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంగా ఎంచుకొని ఎదగాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ మాలతీకి నివాళులర్పించిన జక్కంపూడి రాము



తల్లాడ/మార్చి20(జర్నలిస్ట్ వార్త):
తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నల్లమోతు మాలతి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. గురువారం ఖమ్మంలో ఆమె దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, జక్కంపూడి కిషోర్, జక్కంపూడి రాంబాబు, దీవె ల కృష్ణయ్య, దీవెలసతీష్, దిరిశాల సత్యనారాయణ , పాకాల పాటి శ్రీనివాసరావు, ఇంజ నరసరావు, ,రాయల రాము, వేముల గోవిందు , హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్య క్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీవెల కృష్ణయ్య, ఐనాల నరసింహారావు,

**దశదిన కార్యక్రమానికి హాజరైన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు... గ్రామస్తులు**

నల్లమోతు మాలతి ఎక్స్ ఎంపీటీసీ ఇటీవల కాలంలో అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం విధితమే. వారి దశదిన కార్యక్రమం ఖమ్మం లోని మమత రోడ్డులో గల ఈ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులందరికీ తమ ప్రగాఢ



సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ , దీవెల వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, భూక్య అంజయ్య, ఇసినేపల్లి వెంకటేశ్వర్లు, జర్నలిస్ట్ నర పోగు ప్రసాద్, బుజ్జిబాబు ,తదితరులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యే భవిష్యత్తుకు పునాది

### -కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి

**బోథ్/మార్చి20(జర్నలిస్ట్ వార్త):**
భవిష్యత్తులో ఉన్నతమైన హోదాలో ఉండాలి అంటే పాఠశాల విద్య పునాదిగా ఉంటుందని, క్రమశిక్షణ తో కూడిన విద్య వల్ల భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు గురువారం మండలంలోని దన్నూర్ బి గ్రామ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలోని విద్యార్థులపై సామాజిక మాధ్యమాల ప్రభావం ఎక్కువగా ఉందని సామాజిక మాధ్యమాల్లోని టెక్నాలజీని మంచిని మాత్రమే ఉపయోగించుకొని నైతిక విలువలు కలిగిన, ఉన్నత



విద్యా ప్రమాణాలు నేర్చుకోవాలని, వాటివల్లే భవిష్యత్తు నిర్మాణం ఉంటుందని ఉన్నతమైన స్థానంలో లేదా ఉద్యోగంలో స్థిరపడటానికి పాఠశాల విద్య ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సిహెచ్ రాజు,



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ రావుల శంకర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వనిత, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాళ్ళ ఇంద్రారెడ్డి,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు రాజేశ్వర్ రెడ్డి, స్వామి, జమాల్, శ్రీధర్, పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు

## పదో తరగతి పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి

### - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్/మార్చి20(జర్నలిస్ట్ వార్త):
నేటి నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ నుండి గూగుల్ మీట్ ద్వారా 10వ, తరగతి పరీక్షల ఏర్పాట్లపై పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్ లతో జిల్లా వ్యాప్తంగా ఉన్న 49 పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాల ఏర్పాటు, గుర్తించిన పరీక్షల కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు తదితర అంశాలపై సమీక్షించి, సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాశాఖ జారీ చేసిన నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టు ప్రక్కల సిఆర్పి144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ చీఫ్ సూపర్డెంట్ లకు సూచించారు.పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్ అంటూ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి, విజయలక్ష్మి విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, చీఫ్ సూపరింటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కళ్ళజోళ్ళుపంపిణి



తల్లాడ/మార్చి20(జర్నలిస్ట్ వార్త): దృష్టి లోపం ఉన్న ఇరువై రెండు మంది విద్యార్థులకి గురువారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ఆ,ర్ బి ఎస్ కే వైద్యులు డాక్టర్ శిరీష లు కళ్ళజోళ్ళుపంపిణి చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తల్లాడ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు వైద్యుల ద్వారా ప్రాథమికంగా కంటి పరీక్షలు చేసి వారిలో దృష్టిలోపం ఉన్నవారిని సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లి పరీక్ష చేయించి . తల్లాడ మండలం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు కళ్ళజోళ్ళు ఖమ్మం వైద్య శాఖ ద్వారా ఈ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య లు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ అధికారిగా దుర్గ



**సత్తుపల్లి/వేంసూర్/మార్చి20(జర్నలిస్టు వార్త):**
కన్న తల్లిదండ్రులు.. కట్టుకున్న భర్త దూరమయ్యారు. అయిన తోడబుట్టిన సోదరుడు,మరదలి సహకారం, సాయం తో పోటీ పరీక్షలకు సిద్ధమై సర్కారు కొలువూ సాదించారు దీరమహిళ దుర్గ. వెంసూర్ కి చెందిన కేశవలు, లక్ష్మి ల కుమార్తె దుర్గ. తన స్వగ్రామం లో పది, సత్తుపల్లి లో ఇంటర్, డిగ్రీ పూర్తి చేశారు. 8 ఏళ్ళక్రితం భర్త నీ, తర్వాత తల్లిదండ్రులు నీ కోల్పోయిన దుర్గ అంతా బాధలోనూ దుర్గ తన ఉద్యోగ సాధనలో వెనకడుగు వేయలేదు. దీక్షతో తన భాదని పంటి బిగువున దాచుకుంటూ తన సోదరుడు, మరదలి సహాయ సహకారాలతో తాజాగా సోషల్ వెల్ఫేర్ అధికారి కొలువు కి అర్హత సాధించి ఆదర్శం గా నిలిచారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

### - కాంగ్రెస్ నాయకుడు జక్కంపూడి కిషోర్



తల్లాడ/మార్చి20(జర్నలిస్ట్ వార్త):
మండలంలో 10వ తరగతి విద్యార్థులకు ఫైనల్ ఎగ్జామ్స్ మార్చి 21 నుండి ఏప్రిల్ 2 వరకు జరుగుతున్న సందర్భంగా గురువారం తల్లాడ మండలం విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.పరీక్ష వ్రాయబోయే విద్యార్థులు ఎటువంటి ఒత్తిళ్లకు, భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు దిగ్విజయంగా ముగించుకోవాలని, అంతేకాకుండా విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఫస్ట్ ర్యాంకుల్లో రాణించాలని ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.అంతేకాకుండా పరీక్ష కేంద్రాలలో ఎటువంటి అలజడలు,ఇబ్బందులు జరగకుండా విద్యాశాఖ సిబ్బంది,పోలీస్ శాఖ వారు కట్టదిట్టమైన చర్యలు చేపట్టాలని ఎవ్వరికీ,ఎక్కడ అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను కోరారు.ఈ పరీక్షలకు 269 మంది విద్యార్థిని,విద్యార్థులు హాజరవుతున్నారు.తల్లాడ ప్రభుత్వ హై స్కూల్ లో 150 మంది విద్యార్థులు, లూర్దుమాత పాఠశాలలో 119 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందులో 132 మంది ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యస్తుండగా 137 మంది ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరుగుతాయని కావున సకాలంలో విద్యార్థులు హాజరు కావాలని తెలియజేశారు.

# సీతారామ కళ్యాణ మహోత్సవానికి ఉత్సాహంగా అందజేస్తున్న విరాళాలు



**గణపురం/మార్చి20(జర్నలిస్ట్ వార్త):** సీతారామ కళ్యాణ మహోత్సవానికి ఉత్సాహంగా ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన కి భక్తులు విరాళాలు అందజేస్తున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుల మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఏప్రిల్ ఆరో తారీకు ఆదివారం జరగబోయే సీతారాముల కళ్యాణం మహోత్సవానికి గణపురం గ్రామస్తులు శ్రీరాముల గోపీనాథ్ 30 లీటర్ల వంటనూనెను,కృష్ణ సెల్ వరల్డ్ నిర్వాహకులు 25 కేజీల బియ్యాన్ని శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి గోల్డ్ షాప్ నిర్వాహకులు 25 కేజీల బియ్యాన్ని కరెంటు డిపార్ట్మెంట్ రఘుపతి 25 కేజీల బియ్యాన్ని శ్రీ లక్ష్మీ ఏజెన్సీ నిర్వాహకులు సతీష్ రెడ్డి 50 కేజీల బియ్యాన్ని రంగు ముక్తేశ్వర్ 25 కేజీల బియ్యాన్ని రంగు జగదీశ్వర్ 15 లీటర్ల వంట నూనెను కొత్తపల్లి గ్రామ వాస్తవ్యులు మామిళ్ళ మల్లేష్ వార్డ్ నెంబర్ 25 కేజీల బియ్యాన్ని అందజేశారు.కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిఓకు వినతి పత్రం ఇచ్చిన పంచాయతీ కార్మికులు



తల్లాడ/మార్చి20(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై గురువారం ఎండిఓ కి వినతి పత్రం అందజేశారు గ్రామపంచాయతీ కార్మికులు ఎన్నో సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్క కార్మికుడికి ప్రతి నెల జీతం అందే విధంగా చూడాలని, ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, పెండింగ్ జీతాలు ఇప్పించాలని, పంచాయతీ కార్మికుడు చనిపోతే, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఎవరికైనా లైసెన్స్ లేకపోతే వారికి ట్రాక్టర్ డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలని, ఈఎస్ఐ, పి. యఫ్ సౌకర్యం కల్పించాలని, ఎం పీ డి ఓ కి వినతిపత్రం జరిగింది. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎంపీడీవోకి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో తల్లాడ మండల గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు. ఇమ్మడి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు, బొగ్గుల కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి, లాజరు, వెంకటేశ్వర్లు, కృష్ణ, దాసు, రవి, నారాయణ, వీరాంజనేయులు, మురళి, ప్రభాకర్, బుజ్జి, ఆరోను, రాంబాబు మిగతా పంచాయతీ కార్మికులందరూ పాల్గొన్నారు.

## 22న అన్నారం తై బజార్ వేలం

**పర్వతగిరి, మార్చి 20(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో తైబజార్ ఈనెల 22న వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి మొయినుద్దీన్ తెలిపారు. ఆసక్తిగల వారు ముందుగా డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనవలసిందిగా ఆయన సూచించారు.

**25న పర్వతగిరి అంగడి వేలం**

ఈనెల 25వ తేదీన పర్వతగిరి అంగడితో పాటు ప్రధాన కూడలిలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ లకు వేలం పాట నిర్వహించనున్నట్టు పంచాయతీ కార్యదర్శి రఘు తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు ముందస్తుగా నగదును డిపాజిట్ చేయాలని ఆయన సూచించారు.

## ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు



పర్వతగిరి, మార్చి20(జర్నలిస్ట్ వార్త): మండలంలోని ఏనుగల్లులో ఎంపీ ఈటెల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా గురువారం బస్టాండ్ సమీపంలో తౌర్రి లక్ష్మణ్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్ని రవీందర్, నాగరాజు, ఆకుతోట రాజు, నరేందర్, సత్యం ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

- మామునూరు పోలీస్ స్టేషన్ సమీపంలో ఘటన
- నుజ్జునుజ్జయిన వ్యక్తి శరీరం భాగాలు
- మృతి చెందిన వ్యక్తి వివరాలు ఛేదించిన పోలీసులు



మృతుని ఫైల్ ఫోటో

మామునూరు/మార్చి20(జర్నలిస్ట్ వార్త): గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం తెల్లవారు జామున మామునూరు పోలీస్ స్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. మామునూరు ఎస్సై కృష్ణవేణి తెలిపిన వివరాల ప్రకారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆ వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. గత కొద్దిరోజుల క్రితం జరిగిన మరో ప్రమాదాన్ని మరువక మునుపే మరో ప్రమాదం సంభవించింది. ఏమాత్రం తేడాలేకుండ ఒకే మాదిరిగా ప్రమాదం సంపాదించిందని చెప్పాలి. అప్పుడు జరిగిన రోడ్డు ప్రమాదమే స్థానికులను కొంత కాలం పాటు భయపెట్టింది. అటువైపుగా ప్రయాణించాలంటే ప్రయాణికులు, పాఠశాలలో కొంతకాలం పాటు భయపడ్డారు.ఆ ఘటన మరువక మునుపే అదేవిధంగా మరో ప్రమాదం సంభవించింది. ప్రస్తుతం ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి వివరాలను మామునూరు పోలీసులు సేదించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ప్రమాదానికి గురైన వ్యక్తి సిరిబోయిన బాబు (63)సం:రాలు అనే వ్యక్తి వరంగల్ పోచంమైదాన్ ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించినట్లు తెలిపారు. మామునూరు పోలీస్ స్టేషన్ సమీపంలో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నప్పుడు నేరస్తులను గుర్తించే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు, మరోసారి ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా నేర నియంత్రణలో భాగంగా జాగ్రత్త చర్యలు చేపట్టాలని పలువురు ప్రయాణికులు పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గ్రామాల అభి వృద్ధె లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది

**-అభి వృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు -హాజరై నా మంత్రి పొంగులేటి శ్రీనివాస్**





కల్లూరు/మార్చి20(జర్నలిస్ట్ వార్త): గ్రామాల అభి వృద్ధెలక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని యర్రబోయిన పల్లి, పెద్ద కోరుకోండి గ్రామాలలో పలు అభివృద్ధి యర్రబోయిన పల్లి గ్రామం లో సీసీ రోడ్లు, డ్రైనేజి లకు శంకుస్థాపనచ్చేసి, అనంతరం పెద్దకోరుకోండి గ్రామం లో రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.గ్రామం లో ఎస్సి కమ్యూనిటీ హాల్ ప్రారంభించిచారు.అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హాయ్ అయంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు పోవడం జరుగుతుందని గుర్తు చేశారు. సంక్షేమం దిశగా పేదవాడి అభివృద్ధి లక్ష్యంగా ముందుకుపోవడం కోసం



ప్రణాళికలు సిద్ధం చేసి ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు పోతున్న రేవంత్ సర్కార్ ను ప్రజలు చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటారన్నారు. ప్రజా జీవితంలో పేదోడి అభివృద్ధి లక్ష్యంగా రాహుల్ సోనియాలు తీసుకున్న నిర్ణయాలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నట్లు వివరించారు. మునుపెందు లేని విధంగా గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా వారి వెంట జిల్లా కలెక్టర్,రాష్ట్ర ఇరిగేషన్ శాఖ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కలిసి పెద్ద కోరుకోండి గ్రామ పంచాయితీ లో సీసీ రోడ్లు, డ్రైనేజి లకు శంకుస్థాపన చేసిన తెలంగాణా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో, కల్లూరు ఆర్.డి.వో రాజేందర్, తాసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎస్సై డి.హరిత, వివిధ ప్రభుత్వం శాఖల అధికారులు,సత్తుపల్లి మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఖమ్మం జిల్లా ఆర్యావైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు,కొండపల్లి శ్రీమన్నారాయణ,లక్కినేని కృష్ణ,ఏనుగు సత్యం బాబు, బాగం ప్రభాకర్ చౌదరి,యాసా శ్రీకాంత్,శివకుమార్ నాయక్, మట్టా రామకృష్ణ,బొల్లం ఉపేందర్,సాంబ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు , మహిళా కాంగ్రెస్ నాయకులు, యర్రబోయిన గ్రామం,పెద్దకోరుకోండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గతం మర్చిపోయినవారికి భవిష్యత్తు ఉండదు

**-మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ పై మండిపడ్డ కాంగ్రెస్ శ్రేణులు**



బోథ్/మార్చి20(జర్నలిస్ట్ వార్త): గతం మర్చిపోయినవారికి భవిష్యత్తు ఉండదని మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ పై తన వైఖరి మార్చుకోవాలన్నారు. గురువారం వారు మాట్లాడుతూ తన రాజకీయ పబ్బం గడుపుకోవడానికి తమ నాయకుల మన్ననలు పొందడానికి బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ నోటికొచ్చినట్టు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల పై ఇష్టరీతిన విమర్శలు చేయడం సిగ్గు చేటని,మాజీ ఎంపీపీ తీరుపై బోథ్ కాంగ్రెస్ శ్రేణులు మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గతం మర్చిపోయిన వారికీ భవిష్యత్తు ఉండదని నేడు పత్రికలలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంటూ రాసుకుంటున్నాడంటే అతనికి బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని ఈ రోజు ఆయన వేసుకున్న బట్టలు, ఆయన కట్టుకున్న ఇల్లు, తిరుగుతున్న కార్లు కాంగ్రెస్ పార్టీ బిక్ష అని అలాంటిది తన రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ప్రజలను పాత్రికేయులను తప్పుదోవ పట్టించేలా వ్యవహరించడం ఆయన విజ్ఞత కే వదిలేస్తున్నామన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులకు డిపాజిట్ రాదంటూ వాక్యాలు చేయడం కాదు దమ్ముంటే ఎక్కడ నుండి పోటీ చేస్తారో చెప్పాలని ఎవరికీ డిపాజిట్ రాదో చూయిస్తామని సవాల్ విసిరారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెనకబడిన ప్రాంతం అయిన బోథ్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక నోటికొచ్చిన మాటలు మాట్లాడుతూ ఇష్టరీతినా వ్యవహరిస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు.కాంగ్రెస్ నాయకుల నాలుకలు కోస్తామన్నా తుల శ్రీనివాస్ దమ్ముంటే బోథ్ బస్టాండ్ కి రావాలని ప్రజలే తన వీపు పగలగొడతారని అన్నారు.ఇప్పటికైనా తన గతాన్ని గుర్తుంచుకొని కాంగ్రెస్ పార్టీ, పార్టీ కార్యకర్తలు తనకు చేసింది తెలుసుకొని,మాట్లాడాలని ఇంకోసారి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల జోలికి రాకుండా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, అధికార ప్రతినిధి పసుల చంటి, షేక్, గాజుల పోతన్న, పోశెట్టి, భోజన్న, మహేందర్, శాకీర్, అనిలప్ప, అరుణ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం



**హనుమకొండ/మార్చి20(జర్నలిస్ట్ వార్త):** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జిల్లా స్థాయి పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు నియోజక వర్గాల వారీగా ఎలక్టోరల్ డ్రాఫ్ట్ మొత్తం ఓటర్లు 508379, ఉండగా అందులో ఆడిషన్స్ 5485 డెలిశాన్స్ 866 ఉన్నాయని ఫైనల్ ఎలెక్టోరల్ ఓటర్లు 508379 ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ అనేది నిరంతర ప్రక్రియని18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫామ్ 6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఫామ్ 7 ద్వారా ప్రస్తుతమున్న ఓటరు జాబితాలో ప్రతిపాదిత పేరును చేర్చడం మరియు తొలగించడం కొరకు అభ్యంతరాలకు సంబంధించిన వివరాలను పొందుపరిచినట్లుయితే వారి పేరును ఓటరు లిస్ట్ నుండి తొలగించడం జరుగుతుందని అన్నారు.పొలిటికల్ పార్టీల ప్రతినిధుల ఈ సందర్భంగా వారి సమస్యలను అదనపు కలెక్టర్ కు తెలియజేయడం జరిగింది. ఓటరు కుటుంబ సభ్యులు ఇంటి కోడలు కావచ్చు, లేదా18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు వారి కుటుంబ సభ్యుల బూతులలోని వారి ఓటును కలిగి ఉండాలని, ప్రస్తుతం అలా జరగకుండా వేర్వేరు బూతులలో వారి పేర్లు నమోదు అవుతున్నాయని, ఇట్టి విషయాన్ని ప్రత్యేక చొరవ తీసుకొని కుటుంబ సభ్యుల ఓట్లు ఒకే పోలింగ్ బూతులు ఉండేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఇ.వి శ్రీనివాస్ రావు, ఎండి. మెహల్ భారతీయ జనతా పార్టీ రావు అమరేందర్ రెడ్డి, సిపిఐ జి. ప్రభాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కే.శ్యామ్, వైఎస్ఆర్సిపి రజినీకాంత్ బహుజన సమాజ్ పార్టీ ఎం మనీ, భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) బి. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాయపట్నం బ్రిడ్జి వద్ద డంపింగ్ యార్డులో మంటలు

- ఇబ్బందులు పడుతున్న ఆ ప్రాంత ప్రజలు
- అనారోగ్యం పాలౌతున్నామని ఆరోపణలు
- మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



మధిర/మార్చి20(జర్నలిస్ట్ వార్త): మధిర మున్సిపాలిటీ పరిధిలోని రాయపట్నం బ్రిడ్జి వద్ద గల డంపింగ్ యార్డులో నిత్యం మంటలు రాజుకుంటున్నాయి. ప్రతిరోజు క్రమం తప్పకుండా డంపింగ్ యార్డులో మంటల కారణంగా వాయు కాలుష్యం ఏర్పడి మధిర మున్సిపాలిటీలోని ఆ ప్రాంత ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆరోపిస్తున్నారు. డంపింగ్ యార్డ్ రోడ్డు మార్గం గుండా నిత్యం పలు ప్రాంతాలకు చెందిన వారు తిరుగుతూ ఉంటారు. అటుగా అనేక మంది వాహనదారులు ప్రయాణం చేస్తారు. డంపింగ్ యార్డ్ సమీపంలో ఒకవేళ నిలబడే పరిస్థితి వచ్చిందా? ఇక అంతే సంగతి అన్న చందంగా అక్కడి పరిస్థితులు తయారయ్యాయని బాధిత వర్గాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో నివసించేవారు, ప్రయాణించేవారు, తిరిగేవారు ఇలా ఎవరైనా సరే వాయు కాలుష్యం ఇబ్బందులను ఎదుర్కోవాల్సిందేనని అంటున్నారు. మధిర డంపింగ్ యార్డులో మంటల వలన వాయు కాలుష్యం ఏర్పడి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రజలకు ఎదురవుతున్న ప్రమాదకర పరిస్థితుల నుంచి రక్షించాలని కోరుతూ మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో భాగంగా ఎస్టిపిల ఏర్పాటుకు తక్షణమే స్థలం కేటాయించండి

## - రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

వరంగల్/మార్చి20(జర్నలిస్ట్ వార్త): అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ డిపిఆర్ లో భాగంగా ఎస్టిపిల ఏర్పాటుకు తక్షణమే స్థలం కేటాయించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిడబ్ల్యుఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, కూడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే లతో కలిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ డిపిఆర్ పురోగతి, వేసవిలో నీటి ఎద్దడి లేకుండా మంచినీటి సరఫరా, భద్రకాళి చెరువు పూడితికతీత తదితర అంశాలపై అధికారులతో మంత్రి కొండ సురేఖ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరంగల్ నగర ప్రజల చిరకాల వాంఛ అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సాకారం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత జూన్ మాసంలో వరంగల్ పర్యటన సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, గత నవంబర్ మాసంలో 4,500 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. త్వరితగతిన డిపిఆర్ సర్వే, డిజైనింగ్ తదితర అనుమతులు పనులను పూర్తి చేసి పనులను ప్రారంభించి, నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. జిడబ్ల్యూఎంసీ లోని



66 డివిజన్లో 11 జోన్లుగా విభజించి సీవీరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయుటకు గాను 9 ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిలో సర్వే పూర్తి చేశామని, మిగిలిన నాలుగు ప్రాంతాల్లో భూమి కేటాయించిన వెంటనే సర్వే పూర్తి చేసి డిపిఆర్ సమర్పిస్తామని కన్సల్టెన్సీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా బిల్డ్ కాన్ ప్రైవేట్ సంస్థ ప్రతినిధి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, ఎస్టిపిలో ఏర్పాటు తదితర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సర్వే వేగవంతంగా కొనసాగుతుందని, పరుమార్లు సమీక్షలు, స్థాయిలో పరిశీలనలు చేయడం జరిగిందని, 9 జోన్లలో సర్వే పూర్తయి డిపిఆర్ లు సిద్ధం చేసారని, మిగిలిన నాలుగు జోన్లలో ఎస్టిపిల సర్వే కొరకురెవెన్యూ అధికారుల సహకారంతో భూమిని కేటాయించి సర్వే పూర్తి చేయిస్తామని అశ్విని తానాజీ వాఖడే అన్నారు. ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ తో చర్చించి జిడిల డిజైన్ ఫైనలైజ్ చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. వరంగల్ మహానగరంలోని 2025 జనాభా ధమాంష ప్రకారం ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు.

**ఎద్దడి లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలి**

తాగునీటి సరఫరా పై మంత్రి సమీక్షిస్తూ బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్లో ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. నగర ప్రజలకు ప్రతిరోజు నీరందేలా చూడాలని, ప్రస్తుతం ఉన్న వాటర్ ట్యాంకర్లకు అదనంగా ట్యాంకర్లను ఏర్పాటు చేయాలన్నారు.చేతి పంపులు, బోర్ వెల్స్, రిపేర్లు ఫ్లషింగ్లు చేయాలని మంత్రి సూచించారు. శానిటేషన్ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ శాఖలు సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి కోరారు. ఏదైనా కారణం వల్ల మంచినీటి సరఫరా జరగకుంటే వెంటనే ఆ ప్రాంత ప్రజలకు తెలియజేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు.

**నగరంలోని నాలుగు ఫిల్టర్ బెడ్ల ద్వారా నీటి సరఫరా**

వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ మహానగరం వ్యాప్తంగా ప్రతిరోజు 205 ఎమ్మెల్యే ఎల్ డి నీటి సరఫరా ధర్మసాగర్ సమ్మర్ స్టోరీ ద్వారా నగరంలోని నాలుగు ఫిల్టర్ బెడ్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. సమ్మర్ ఆక్షన్ ప్లాన్, అన్నువల్ మెయిన్టెనెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు లీకేజ్ లు, అరికట్టడంతో పాటు సక్రమంగా నీరు అందించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగరంలోని 85 శాతం ప్రాంతాలకు ప్రతిరోజు, 15 శాతం ప్రాంతాలకు దినం తప్పి దినం మంచినీరు అందిస్తున్నామన్నారు.

**మంచినీటి ఎద్దడి జరగకుండా అధికారులతో సమీక్షిస్తూనే ఉన్నాం: వరంగల్, హనుమకొండ కలెక్టర్లు**

వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, పి ప్రావిణ్య మాట్లాడుతూ ప్రతి మండలానికి జిల్లా స్థాయి అధికారి, మండల ప్రత్యేక అధికారిగా నియమించి వరంగల్, హన్మకొండ నగరాలతో పాటుగా జిల్లాల వ్యాప్తంగా మంచినీటి ఎద్దడి జరగకుండా అధికారులతో సమీక్షించి ఎప్పటి కప్పుడు సూచనలు అందిస్తూ, తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**డివిజన్ల వారీగా నీటి సరఫరా కోసం ఫిర్యాదులు అందుతున్నాయి: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ వరంగల్ మహానగరంలోని విలీన గ్రామాలలో పలు డివిజన్లలో మంచినీటి సరఫరా కోసం ప్రజల నుండి సంబంధించిన ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. వాటికి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ క్రమం తప్పకుండా మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**పూడికతీత పురోగతిపై మంత్రి కొండ సురేఖ సమీక్ష**

భద్రకాళి చెరువు పూడికతీత పురోగతిపై మంత్రి కొండ సురేఖ సమీక్షించారు. పూడికతీత పనులలో వేగం పెంచి వర్షాకాలం ప్రారంభం కాకముందు లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రకాళి చెరువులో 5 బ్లాక్లుగా విభజించి, 3 బ్లాకులలో పూడికతీత పనులు కొనసాగుతున్నాయని, 2 బ్లాక్లలో టెండర్లు పిలిచి పనులను ప్రారంభిస్తామని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి బల్దియా, ఇంజనీరింగ్, కూడా, ఇరిగేషన్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తలపై బండరాళ్లతో వికలాంగుల నిరసన

**- తక్షణమే వికలాంగుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించాలి**

**- లేదంటే రాష్ట్ర ప్రభుత్వానికి భవిష్యత్తు ఉండదని వెల్లడి**

**- రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరిక**

వర్ధన్నపేట/మార్చి20(జర్నలిస్ట్ వార్త):
బడ్జెట్ లో వికలాంగులకు భరోసా ఇవ్వని మంత్రి భట్టి విక్రమార్క తీరును నిరసిస్తూ బండ రాళ్లు తలపై పెట్టుకోని గురువారం భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ బృందం వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బడ్జెట్ ను వెంటనే సవరించి వికలాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి, పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తు లేకుండా చేస్తామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ రాష్ట్రంలో దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క తీరు దురదృష్టకరమణి రాజేష్ అన్నారు. బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి పైసా నిధులు కేటాయించకుండా, వికలాంగుల సమాజాన్ని చిన్న



చూసిన రాష్ట్ర బడ్జెట్ మంత్రి బట్టి విక్రమార్క తీరును నిరసిస్తూ వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో బండ రాళ్లను తలపై పెట్టుకోని సంఘం నేతలతో కలిసి వినూత్న నిరసనకు తెర లేపారు. రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది వికలాంగులు అంగ వైకల్యంతో బాధపడుతున్నారు. అణగారిన వర్గంగా అవమానాలను ఎదుర్కొంటున్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం చాలీచాలని పెన్షన్ల పెంపుదల కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అవిటి తనంతో బాధపడే తమ బాధలను లెక్కచేయకుండా తమ ఓట్లతో అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ గుర్తించి అక్కున చేర్చుకోవాల్సింది పోయి, ఉన్న అవకాశాలను సైతం అణచివేస్తూ వికలాంగుల సంక్షేమాన్ని, వికలాంగుల సంక్షేమ శాఖను నామరూపాలు లేకుండా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న తీరు తమను ఆవేదనకు గురిచేస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే 6000 పెన్షన్ ఇస్తామని, ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని, రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళ శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి, ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమిస్తామని అనేక హామీలు ఇచ్చారు. వికలాంగుల సమాజాన్ని నమ్మించి వికలాంగుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల అభివృద్ధి, సంక్షేమానికి పాటు పడకుండా, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, మాయమాటలతో కాలం వెళ్లదీస్తున్న తీరు మంచిది కాదని హెచ్చరించారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు తమ తీరును మార్చుకుని ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్ సవరించి, వికలాంగుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలన్నారు. వికలాంగుల సమాజానికి ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. లేనిపక్షంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షరీఫ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి, సంఘం నాయకులు ఆకారపు వెంకన్న, తలారి సహదేవుడు, ఓట్టేపాక ముత్తయ్య, రాయపర్తి మండల అధ్యక్షులు ఇస్లావత్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవిక బడ్జెట్ అందరికీ సంతృప్తి నిచ్చిన బడ్జెట్



వర్ధన్నపేట/మార్చి20(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2025-26 రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి బడ్జెట్ మొన్న అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. గురువారం వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏద్దు సత్యం అధ్యక్షతన సమావేశమైనారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మాజీ జెడ్పీటీసీ, కొత్తపల్లి మాజీ సర్పంచ్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొషాల వెంకన్న గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా, అస్తవ్యస్తంగా ఉన్న వాటిని అన్నిటిని అధిగమించే ప్రయత్నం చేస్తూనే 3 లక్షల 4 వేల 9 వందల 65 కోట్ల ప్రణాళికతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షిస్తూ తీసుకువచ్చిన బడ్జెట్ మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, స్కూలు, విశ్వవిద్యాలయాలు, రైతన్నలకు, విద్యుత్తు, నీటిపారుదల శాఖ, వైద్యం, పౌరసరఫరా, రోడ్లు, భవనాలు మాత్రమే కాకుండా అన్ని వర్గాలు, అన్ని వ్యవస్థలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ సంతృప్తినిచ్చి, ఆమోదయోగ్యంగా ఉందని వారు అభిప్రాయ పడ్డారు.

# బ్యాంకులకు వరుసగా నాలుగురోజులు సెలవులు

## యధావిధిగా ఆన్‌లైన్ సేవలు




**న్యూఢిల్లీ,మార్చి20(జర్నలిస్ట్ వార్త):**
బ్యాంకులు వరుసగా నాలుగు రోజుల పాటు మూతపడనున్నాయి. వారాంతంతో పాటు బ్యాంకుల సమ్మె ఇందుకు కారణం. వచ్చే వారం దేశవ్యాప్తంగా బ్యాంకులు సమ్మెబాట పట్టనున్నాయి. తమ డిమాండ్ల పరిష్కారం కోసం యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మెకు పిలుపునిచ్చింది. మార్చి 23వ తేదీన అర్ధరాత్రి నుంచి మార్చి 25 వరకు సమ్మె కొనసాగనుంది. దీంతో ఆ రెండు రోజుల పాటు బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. డిమాండ్ల పరిష్కారం కోసం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తో జరిగిన చర్చలు విఫలమవడంతో యూఎఫ్‌బీయూ సమ్మెకు పిలుపునిచ్చింది . రెండు రోజుల పాటు బ్యాంకుల సమ్మెతో భారత ఆర్థిక రంగం స్తంభించిపోనుంది ఈ సమ్మెలో ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ బ్యాంకులతో పాటు- ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకు సిబ్బంది కూడా పాల్గొననున్నారు. అయితే వచ్చే వారంలో బ్యాంకుల సమ్మె అయినప్పటికీ ముందు నుంచే అంటే మార్చి 22 నుంచే బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. మార్చి 22న నాల్గవ శనివారం, తరువాత ఆదివారం బ్యాంకులకు సెలవులు. ఆపై మార్చి 24, 25 సోమ, మంగళవారం బ్యాంకుల సమ్మె నేపథ్యంలో దాదాపు నాలుగు రోజుల పాటు- బ్యాంకు సేవలకు అంతరాయం కలుగనుంది. బ్యాంకు సేవలు నిలిచిపోనున్నప్పటికీ ఆన్‌లైన్ సేవలు మాత్రం అందుబాటు-లో ఉండనున్నాయి. అలాగే ఏటీఎం సేవలు కూడా అందుబాటులో ఉంటాయని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. రెండు రోజుల పాటు సెలవులు, రెండు రోజుల పాటు- సమ్మె కారణంగా నగదు లావాదేవీలు, చెల్లింపులు, అడ్వాన్సులు వంటి బ్యాంకింగ్ సేవలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. తాత్కాలిక ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించడం, అన్ని బ్యాంకులకు ఐదు రోజుల పని దినాలను అమలు చేయడం, పనితీరు సమీక్షలను ఉపసంహరించుకోవడం, దాడుల నుంచి బ్యాంకు అధికారులు, సిబ్బందికి భద్రత కల్పించడం. గ్రాచ్యుటీ చట్టాన్ని సవరించడం వంటి డిమాండ్లతో బ్యాంకులు సమ్మె బాట పడుతున్నాయి.

# పాఠశాల స్థలాన్ని మింగేసిందెవరూ?

**- 8 గుంటల స్థలం 4 గుంటలుగా ఎలా మారింది?**

**- రోజుల గడుస్తున్న కొద్ది స్థలం కరిగిపోతుందా?**

**- పాఠశాల స్థలాన్ని కాపాడాలంటూ వినతులు**

**నర్సంపేట/మార్చి20(జర్నలిస్ట్ వార్త):**
నర్సంపేట సర్వాపురం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలాన్ని మింగేసిందెవరన్న సంగతి ప్రశ్నార్థకమైంది. ఇప్పుడా అప్పుడా ఆ పాఠశాల 1976లో నిర్మాణం జరిగినట్లు ఆనవాళ్లు చెబుతున్నాయి. అలాంటి పాఠశాలకు పూర్వ విద్యార్థుల కథనం ప్రకారం ఎనిమిది గంటల స్థలం ఉండేదని చెబుతున్నారు. ప్రస్తుతం కేవలం నాలుగు గుంటల స్థలం మాత్రమే కనిపిస్తుందని ఆరోపిస్తున్నారు. ఎవ్వరు కబ్జా చేసి ఆ స్థలాన్ని ఎంగేసారో ఇప్పటివరకు సంబంధిత అధికారి గుర్తించకపోవడం దురదృష్టకరమని పలువురు విమర్శిస్తున్నారు. ఎవరిదైనా ఇంటి స్థలానికి సంబంధించి ఒక్క గజం స్థలం తేడా వచ్చినా.. ఒకరిపై మరొకరు దాడులకు పాల్పడి ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో



ప్రజలందరికీ తెలిసిన విషయమే. అలాంటప్పుడు 4 గుంటల స్థలం ఉన్నఫళంగా కనిపించకుండా పోయిందని స్థానికులు, పూర్వ విద్యార్థులు మొరపెట్టుకుంటుంటే సంబంధిత శాఖ అధికారులు ఏం చేస్తున్నారో వారికే తెలియాలి. ఒకవేళ అధికారులు ఎవరిని గుర్తించలేని ఎడల మరెవ్వరు స్థలాన్ని కబ్జా చేయనప్పుడు ఆ స్థలం ఏమైందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ ఎవరికీ తెలియని తీవ్రపరిణామాలు ఏమైనా తలెత్తుతున్నాయా? కాలం గడిచే కొద్దీ స్థలం కొద్దిగా మారుతుందా? ఎవరైనా వస్తువును ఎత్తుకెళ్లినట్లు దొంగలేమైనా ఎత్తుకెళ్లారా? ఏమిటి అన్న సంగతి తెలియాల్సి ఉంది. దాదాపుగా ఆ పాఠశాలకు 49 సంవత్సరాల చరిత్ర ఉంది. అంటే ఆ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి, సమాజంలో గుర్తించబడే విధంగా ఎంతోమందిని తయారుచేసిన ఘనత ఆ పాఠశాలకు దక్కుతుంది. అలాంటి పాఠశాల స్థలంపై కన్నేసిన పుణ్యాత్ములు ఎవరైనా సంగతి అంతర్గతంగా మిగిలిపోయింది. ఇట్టి విషయమై గతంలో 7/08/2024 రోజున 5 మంది స్థానికులు మున్సిపల్ కమిషనర్ ని కలిశారు. ఆ పాఠశాల స్థలాన్ని కబ్జా కోరల్లో నుంచి రక్షించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. దాదాపుగా 7 నెలల క్రితం మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన సందర్భాలు ఉన్నాయి.

## డీఈఓ అధికారికి నివేదిక సమర్పించడం జరిగింది

నర్సంపేట ఎంఈఓ తెలిపిన వివరాల ప్రకారం ఆ పాఠశాల స్థలం కబ్జాకు గురైందని స్థానికుల ఆరోపణల ప్రకారమే వరంగల్ విద్యాశాఖ అధికారికి జరిగిన సంఘటనపై రిపోర్టు తయారు చేసి, నివేదిక సమర్పించినట్లు తెలిపారు. తదుపరి ఉన్నతాధికారులు ఎలాంటి ఆదేశాలు జారీ చేసిన తక్షణమే పాటించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. పూర్వం నిర్మించిన పాఠశాల కావడంతో నూతన భావన నిర్మాణానికి అనుమతులు వచ్చాయని తెలిపారు. అక్కడ నూతన భవన నిర్మాణాన్ని పూర్తిచేసి నూతన విద్యా విధానానికి పునాది వేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. స్థానిక ప్రజలు ప్రైవేటు పాఠశాలల వైపు చూడకుండా ప్రభుత్వం అన్ని వసతులతో ఉచితంగా అందిస్తున్న నాణ్యమైన విద్య తమ పిల్లలు అభ్యసించేలా తల్లిదండ్రులే కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మహిళా సాధికారతకు ప్రభుత్వ కృషి

## - రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ




**- దేశాయిపేటలో ప్రభుత్వ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ప్రారంభించిన మంత్రి**

**- 9462 స్వయం సహాయక బృందాలకు 20 కోట్ల 84 లక్షల 73 వేల బ్యాంక్ లింకేజీ చెక్ అందజేత**

**- వరంగల్ ఖిలా వరంగల్ మండలాల ప్రజలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**






**వరంగల్/మార్చి20(జర్నలిస్ట్ వార్త):** మహిళా సాధికారతకు ప్రభుత్వ కృషి చేస్తుందని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. వరంగల్ (తూర్పు)నియోజకవర్గ పరిధి దేశాయిపేటలో దుర్గాబాయి మహిళ శిశు వికాస కేంద్రం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ను గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఆవరణలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక పురోభివృద్ధికి అనేక రకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తీసుకురావడం జరిగిందన్నారు. మహిళలు స్వ శక్తిగా ఎదగాలని మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కేటాయించడం ద్వారా రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెంచవచ్చునని అన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో మహిళలకు 40 శాతం కేటాయింపులు చేశారని మంత్రి గుర్తు చేశారు. మహిళలకు ఇప్పటికే ఫ్రీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ లలోపు ఉచిత విద్యుత్, రూ.500 లకే సిలెండర్ అందించడంతో పాటు ఆర్టీసీ బస్సుల నిర్వహణను సోలార్ యూనిట్ కేటాయింపు మహిళా సంఘాలకే అప్పగించడం జరిగిందని అన్నారు. దేశం లోనే తొలిసారిగా కుల గణనను శాస్త్రీయ బద్ధంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేయడం గొప్ప విషయమని యువతకు చేయూతను అందించడానికి 6 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు 4 లక్షల చొప్పున అందజేసి స్వయం ఉపాధికి కృషి చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ తర్వాత 2వ, పెద్ద నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా శిక్షణను అందజేసి, ఉపాధి అందజేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణను అందించడానికి మగ్గం వర్క్, బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సులతో పాటు నర్సింగ్ యందు శిక్షణను అందజేయడానికి మంత్రి ప్రత్యేక చొరవ చూపారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందులో మహిళ శక్తి ద్వారా క్యాంటీన్లను ఏర్పాటు చేశారని మహిళల స్వయం ఉపాధి కోసం పెట్రోల్ పంపుల నిర్వహణతో పాటు ఎంటర్ ప్రినర్లులుగా ఎదగడానికి మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు.

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ

మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వ కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఉన్నతంగా ఎదుగుతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం నర్సింగ్ యందు శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు మంత్రి చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు.






### లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

ఖిలా వరంగల్ మండలానికి చెందిన 83 మందికి షాదీ ముబారక్, 140 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను వరంగల్ మండలానికి చెందిన 101 మందికి షాదీ ముబారక్, 163 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను మొత్తం రూ. 4 కోట్ల 87 లక్షల 56 వేల 492 చెక్కులను మంత్రి అందజేశారు.

### స్వయం సహాయక బృందాలకు బ్యాంక్ లింకేజీ చెక్

వరంగల్ జిల్లాకు చెందిన 9,462 స్వయం సహాయక బృందాలకు 20 కోట్ల 84 లక్షల 73 వేల బ్యాంక్ లింకేజీ చెక్ ను మంత్రి స్వయం సహాయక సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు కావేటి కవిత, సురేష్, జోషి, పోశాల పద్మ, భోగి సువర్ణ, చితాకుల అనిల్, బస్వరాజు





కుమారస్వామి, బైరబోయిన ఉమ, డిఆర్డిఓ కౌసల్య దేవి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహశీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

## టెలీఅవీవ్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు -తాజాగా 70 మంది మృతి చెందినట్లు అంచనా

**గాజా,మార్చి20(జర్నలిస్ట్ వార్త):**
ఇజ్రాయెల్, హమాస్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తాజాగా టెల్‌అవీవ్ దళాలు మరోసారి వైమానిక దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో అనేకమంది మృతి చెందినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం గాజాపై ఐడీఎఫ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో దాదాపు 70 మంది మృతి చెందినట్లు- స్థానిక అధికారులు తెలిపారు. ఇందులో ఓ మహిళతో సహా అనేక మంది చిన్నారులు ఉన్నట్లు- వెల్లడించారు. ఇక, ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్ గాజాకు తీవ్ర హెచ్చరికలు చేశారు. బందీలందరినీ తిరిగివ్వడానికి ఇదే చివరి అవకాశమని లేకుంటే తీవ్ర పరిణామాలు



ఎదుర్కోవాల్సి ఉంటు-ందని పేర్కొన్నారు. మరోవైపు.. నెట్జారిమ్ నడవాలో కొంత భూభాగాన్ని టెల్‌అవీవ్ స్వాధీనం చేసుకుంది. ఇక్కడినుంచి పాలస్తీనావాసుల కదలికలను నియంత్రించే వెసులుబాటు- దానికి దక్కింది. మంగళవారం గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో 400 మందికి పైగా మృతిచెందగా.. అనేకమంది గాయపడ్డారు. మృతుల్లో చిన్నారులు, మహిళలే ఎక్కువమంది ఉన్నారు. ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో మార్పులు చేయడానికి హమాస్ తిరస్కరించడంతోనే దాడులకు ఆదేశించానని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. బందీలను విడుదల చేయడానికి హమాస్ పదేపదే నిరాకరిస్తోందని, యుద్ధ లక్ష్యాలను సాధించడానికి గాజాలోని హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దాడులు చేస్తోందని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇజ్రాయెల్ ఇప్పటినుంచి హమాస్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటు-ందని తెలిపారు. ఈ దాడులను హమాస్ తీవ్రంగా ఖండించింది. టెల్‌అవీవ్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని పేర్కొంది. ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని మిలిటెంట్ సంస్థ హెచ్చరించింది.

# ప్రజాప్రతినిధుల సాంస్కృతిక ప్రదర్శన

## ఆకట్టుకున్న రఘురామ దుర్యోధన పాత్ర

### బాలచంద్రుఇ వేషధారణలో మంత్రి కందుల దుర్గేశ్

### చప్పట్లతో అభినందించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్





**విజయవాడ,మార్చి20(జర్నలిస్ట్ వార్త):**
విజయవాడఏ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు గురువారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలను స్వయంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, తదితరులు హాజరయ్యారు. క్రీడా, సాంస్కృతిక పోటీల విజేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు బహుమతులను అందజేసారు. దుర్యోధనుడు వేషధారణలో ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు ఆకట్టుకున్నారు. ఏమంటివి ఏమంటివి అంటూ ఎన్టీఆర్ డైలాగ్స్‌తో రఘురామకృష్ణంరాజు ఏకాపాత్రాభినయం చేశారు. రఘురామకృష్ణంరాజు డైలాగ్స్‌కు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి సహా సభ్యులంతా చప్పట్లు కొట్టారు. కేరింతలతో ప్రాంగణం మార్మోగింది. తమ తమ స్థానాల్లో నిలబడి రఘురామను మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అభినందించారు. దానవీరశూర కర్ణ సినిమాలోని ఎన్టీఆర్ డైలాగ్స్‌తో రఘురామ ఏకపాత్రాభినయం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరావులు హాస్య నటనతో ఆకట్టుకున్నారు. ఇరువురు ఎమ్మెల్యేలు పాటలతో హాస్యం పండించారు. ఎమ్మెల్యేల నటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తదితరులు కడుపుబ్బా నవ్వుకున్నారు. పల్నాటి బాలచంద్రుడి వేష ధారణలో మంత్రి కందుల దుర్గేష్ అదరగొట్టారు. వేషధారణ, అద్భుతమైన డైలాగ్‌లతో అందరినీ ఆకర్షించారు. దుర్గేష్ ప్రదర్శనకు సభ్యుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి.

# ఎస్సీవర్గీకరణ హీరోలు మందకృష్ణ, చంద్రబాబు

**వారిద్దరి వల్లనే వర్గీకరణకు న్యాయం దక్కింది**

**మందకృష్ణ గుండె ధర్యంతో మాదిగలకు బలం**

**ఎస్సీవర్గీకరణ చర్చలో పవన్ కళ్యాణ్**



**అమరావతి,మార్చి20(జర్నలిస్ట్ వార్త):**
ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయి వరకు వచ్చిందంటే మందకృష్ణ మాదిగ, ఏపీ సీఎం చంద్రబాబు కారణమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాదిగ అని చెప్పగలిగే గుండె ధైర్యం కలిగిన వ్యక్తి మందకృష్ణ. ఆ కులానికి వన్నె తెచ్చిన ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయి. గుర్తింపు లేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయి. సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదిక చాలా అద్భుతంగా ఉంది. ఇది అందరికీ మేలు చేస్తుందని ఆశిస్తున్నట్లు పవన్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబుకు పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో అందరికీ మేలు జరుగుతుందని ఆశిస్తున్నట్లు- ఆయన తెలిపారు. మాదగ కులానికి వన్నె తెచ్చిన మందకృష్ణకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. అసమానతలపై ఇంకా పోరాటం చేయాల్సి ఉందన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. వర్గీకరణపై ఇచ్చిన మాట సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నారని అన్నారు.

ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ.. కమిషన్ నివేదిక ప్రకారం జిల్లాల వారీగా దామాషా ప్రకారం రిజర్వేషన్ విధానం అమలు చేయాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో దళితులు అగ్రపథాన నిలిచారని గుర్తు చేశారు. దళిత వాడల్లో సంపద సృష్టి జరిగిందని వివరించారు. 800 ఎకరాలు దళితుల భూములు ఇడుపులపాయ ఎస్టేట్‌లో జగన్‌రెడ్డి కుంటుంబం ఆక్రమించుకుందని ఆయన ఆరోపించారు. టీడీపీ మరో ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్ మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఎస్సీలకు సంబంధించిన అనేక పథకాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ కోసం టీడీపీ మొదటి నుంచీ కట్టు-బడి ఉందని ఆయన గుర్తు చేశారు. అంతకుముందు ఎస్సీ వర్గీకరణపై ఏక సభ్య కమిషన్ నివేదికను మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ఉభయ సభల ముందు ప్రవేశపెట్టారు. దీనిపై స్వల్పకాలిక చర్చ జరిగింది. అందులోభాగంగా ఈ అంశంపై సీఎం చంద్రబాబు నాయుడితోపాటు- డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ తదితరులు సభలో మాట్లాడారు.

# ఫోన్‌ట్యాపింగ్ కేసులో హరీశ్‌కు ఊరట



**హైదరాబాద్ మార్చి20(జర్నలిస్ట్ వార్త)::** రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యా పింగ్ కేసులో మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఎ హరీశ్‌రావుకు ఊరట లభించింది. ఆయనపై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసును గురువారం హైకోర్టు కొట్టివేసింది. తన ఫోన్ ట్యాపింగ్ చేశారని రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హరీశ్ రావుతో పాటు టాస్క్ ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్‌రావుపై పంజా గుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీంతో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశా రు. దర్యాప్తులో భాగంగా హరీశ్‌రావును అరెస్టు చేయవద్దంటూ గతంలో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఇక ఈ పిటిషన్‌పై ఇరు వైపుల వాదనలు ముగియడంతో హరీశ్‌రావుపై దాఖలైన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్ ను కొట్టివేస్తూ తాజాగా హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.